## నమ్మకమే బ్యాంకుల అభివృద్ధికి మూలం



2




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శుక్రవారం 26 జులై 2024



- కంపు కొడుతున్న జిల్లా ఆసుపత్రి పరిసరాల
- వర్షాలతో పెచ్చులూడిపడుతున్న భవనం పైకప్పులు
- పారిశుధ్య నిర్వహణ లేకపోవడంతో ఆవరణలోనే వ్యర్థాలు
- దుర్వాసన వెదజల్లుతున్న వార్డుల్లోనే రోగుల అవస్థలు
- ఆసుపత్రి అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు పైసా విదల్చని సర్కారు

# పెద్దాసుపత్రికి సుస్తీ!

**ఖమ్మం**

పదేళ్ల కేసీఆర్ పాలనలో ఓ వెలుగు వెలిగిన పెద్దాసుపత్రి సమస్యల వలయంలో కొట్టుమిట్టుడుతోంది. జాతీయస్థాయిలో రెండు దఫాలుగా కాయకల్ప అవార్డులు గెలుచుకున్న ఆసుపత్రి నిధులు రాక.. నిర్వహణ లేక అస్తవ్యస్తంగా మారింది. పాత ఆసుపత్రి భవనం శిథిలావస్థకు చేరి వర్షాలతో కురుస్తోంది. పెచ్చులూడి పడుతున్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వైద్య సిబ్బంది బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వర్తించాల్సి వస్తోంది. జబ్బుతో రోగి ఆసుపత్రికి వస్తే పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడంతో పరిసరాలను చూసి రోగం మరింత ముదిరిపోయే పరిస్థితి ఏర్పడింది. సరిగ్గా ఏడాది క్రిత్రం వరకు అక్కడకు వెళితే రోగాలు నయమవుతాయని అంతా భావించారు. అద్భుతమైన వసతులు, కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించడంతో ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాలకు చెందిన వారంతా క్యూ కట్టిన సంగతి విదితమే. ఇప్పుడా భావన తొలగిపోయి.. ఖమ్మంలోని సర్కారు దవాఖానకు వెళితే కొత్త రోగాలు పుట్టుకొస్తాయని బెంబేలెత్తుతున్నారు.

**చెరువును తలపిస్తోన్న ప్రాంగణం**

ప్రస్తుత వర్షాలతో రోగాలను పారదోరాల్సిన జిల్లా సార్వజనీన ఆసుపత్రి ప్రాంగణం వర్షపు నీరు నిలిచి చెరువులను తలపిస్తోంది. అడుగు తీసి అడుగేయాలంటేనే జనం, రోగులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రోజుకు వెయ్యి నుంచి 1,500 మధ్యలో ఓపీ, 500లకుపైగా ఇన్ పేషెంట్లు, వందల సంఖ్యలో వైద్యులు, సిబ్బంది సంచరిస్తుంటారు. ఉమ్మడి జిల్లాకే మణిహారంగా మారిన దవాఖాన అపరిశుభ్రతకు నిలయంగా

- మిగతా 11లో

# విద్యారంగంపై ఇంత వివక్షా?

- తక్కువ నిధుల కేటాయింపుపై విద్యార్థి సంఘాల మండిపాటు
- ఖమ్మం నగరంలో బడ్జెట్ ప్రతులు దహనం చేసి నిరసన

**ఖమ్మం**

'విద్యారంగంపై ఇంత వివక్షా?' అంటూ విద్యార్థి సంఘాల నేతలు ప్రశ్నించారు. తెలంగాణ బడ్జెట్‌లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడం పట్ల మండిపడ్డారు. ఈ సందర్భంగా వేర్వేరు ప్రాంతాల్లో గురువారం బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన తెలియజేశారు. పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఖమ్మం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద బడ్జెట్

- మిగతా 10లో



# కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం....

**కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం...**
**కార్మిక, సన్న చిన్న కారు రైతాంగ, ప్రజావ్యతిరేక, బడ్జెట్ ను వ్యతిరేకించండి.**
**సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు: చలమాల విఠల్ రావు**




పెనుబల్లి, జులై 25 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండల కేంద్రంలోని వి.యం బంజర రింగ్ సెంటర్ నందు గురువారం సిపిఎం, సిఐటియు, పెనుబల్లి మండలం కమిటీ సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయడం జరిగింది. కేంద్రాల్లో ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మిక రైతాంగ పేద ప్రజానీకం వ్యతిరేకమైన బడ్జెట్ ప్రతులను సూచికగా దగ్ధం చేయడం జరిగింది. సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతి రావు అధ్యక్షతన జరిగిన సభలో సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ మంగళవారం నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి ఖమ్మం జిల్లాకు తీవ్రమైన నష్టం చేకూర్చిందని,



తెలంగాణ రాష్ట్రం నుంచి ఎనిమిది మంది పార్లమెంటు సభ్యులు ఉన్నప్పటికీ బిజెపి ప్రభుత్వం తెలంగాణకి మొండిచేయి చూపిందని, సన్నా చిన్నకారు రైతాంగానికి ఎరువులు సబ్సిడీలు ఎత్తేసారని, రైతే దేశానికి వెన్నుముక అని చెప్పే పాలకులు ఆ రైతు నే మర్చిపోయారని, సత్తుపల్లి ప్రాంతంలో రైల్వే కొవ్వూరు లైన్ ను ప్రతిపాదన కనీసం ప్రస్తావం చేయలేదని, నిరుద్యోగులు గురించి పట్టించుకున్న నాథుడే లేడని, కార్మిక వర్గానికి పూర్తిస్థాయిలో బడ్జెట్ అన్యాయం చేసిందని, ఆ పెట్టుబడుదారులకు కార్పోరేషన్ భారతదేశ సిరిసంపదలను తాకట్టు పెడుతుందని, భారతదేశంలో ఉన్న 20 కుటుంబాలకే దేశ సంపదను మొత్తం కట్టబెట్టే పరిస్థితిలో నరేంద్ర మోడీ, అమిత్ షా, నిర్మల సీతారాం, వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, సిఐటియు నాయకులు మిద్దె స్వామి, నిమ్మల వీరయ్య, మల్లెలి నరసింహారావు, బజ్జూరు మురళీకృష్ణ, చింత చంటబ్బాయి, వత్సవాయి శ్రీనివాసరావు, దుర్గమ్మ, మరీదు వాసు, దర్గయ్య, బుర్రి సీతారాములు, బెజవాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మకమే బ్యాంకుల అభివృద్ధికి మూలం



**జిఎం చంద్రశేఖర**

ఖమ్మం జూలై 25 ప్రజా జ్యోతి : బ్యాంకింగ్ రంగంలో రాణించాలంటే కస్టమర్లకు సరైన సమయంలో సహాయ సహకారాలు అందించాలని కెనరా బ్యాంక్ జనరల్ మేనేజర్ చంద్రశేఖర అన్నారు. గురువారం కెనరా బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్ జరుపుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా మన బ్యాంకు పై నమ్మకంతో వచ్చిన ప్రతి కస్టమర్ మనకి దేవుడు లాంటి వారని, వారి మన్నలను మనం పొందిన నాడే బ్యాంకు పురోభివృద్ధికి అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు నేడు సమాజంలో అనేక రకాల బ్యాంకులు వస్తున్నాయని కొన్ని నిలతొక్కుకుంటే మరికొన్ని కనుమరుగవుతున్న సంగతి మనం చూస్తున్నామన్నారు. ఖమ్మం మెయిన్ బ్రాంచ్ నందు ఉద్యోగులు, సిబ్బంది నిత్యం కస్టమర్లకు తగు సహాయ సహకారాలు అందించడం వలన మాత్రమే 50 సంవత్సరాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నారు. ఏజీఎం మాధవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాత ఖమ్మం అత్యంత పెద్ద నగరం అని ఇక్కడ వ్యాపారులు కానీ కార్మికులు, కానీ రైతులు కానీ చాలా నమ్మకంతో







బ్యాంకులకు వస్తా అన్నారు. తాను వారంలో ఒక రోజైనా ఈ బ్యాంకుకు వస్తానని ఇక్కడ సిబ్బంది ఖాతాదారులతో ఎంతో మెలకువగా ఉంటారని, ఖాతాదారులు సైతం ఈ బ్యాంకు తమ బ్యాంకు అనే విధంగా సిబ్బంది ప్రవర్తిస్తారు అన్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్ రంగంలో సిబ్బంది పనితీరు వారు ఖాతాదారులతో పెట్టుకునే సంబంధాలు బ్యాంకుల అభివృద్ధికి నిచ్చెనల పనిచేస్తాయి అన్నారు. కార్యక్రమంకు ముందు కొన్ని దశాబ్దాలుగా బ్యాంకులో ఖాతాను ప్రారంభించి నేటి వరకు ఎన్ని బ్యాంకులు వచ్చినప్పటికీ ఇదే బ్యాంకులో కొనసాగుతూ ఉన్న అనేక మందికి గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్ సందర్భంగా సన్మాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ పడదయ్య హీరేమత్, సీనియర్ మేనేజర్లు రమ్య రెడ్డి జి నాగేశ్వరరావు విజయ చంద్ ఆర్ వెంకటేష్ మేనేజర్లు ఎర్రయ్య, బి రాజు, రామకృష్ణ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## 10 వేలు విలువగల నోట్ పుస్తకాలు పెన్నులు పంపిణీ



కల్లూరు జూలై 25(ప్రజా జ్యోతి): స్థానిక ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ.10 వేల విలువగల నోట్ పుస్తకాలు పెన్నులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పొదిలి పద్మ చేతుల మీదగా గురువారం విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి ప్రధానోపాధ్యాయులు వాసిరెడ్డి నాగ పద్మ అధ్యక్షత వహించారు. రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నున్న కృష్ణయ్య సహకారంతో కీర్తిశేషులు అంజిరెడ్డి,కోటేశ్వరమ్మ, జ్ఞాపకార్థం వారి కుమారులు మారెళ్ళ శ్రీనివాస్ రెడ్డి,కైలాష్ రెడ్డి పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులు, పెన్సిళ్ళ,ఎరైజర్స్,పఠనా సామాగ్రిని పదివేల రూపాయలతో కొనుగోలు చేసి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం, దాతలు కల్పిస్తున్న సౌకర్యాలతో ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాము నాయక్,బి రాంబాబు, రమాదేవి,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ చికిత్స కోసం 50 వేల ఆర్థిక సహాయం.



సత్తుపల్లి జులై25 ప్రజా జ్యోతి ఆర్ సి.: తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల యందు గెస్ట్ ఫ్యాకల్టీ గా పనిచేస్తున్న జీ.మోహన్ రావు వారి సతీమణి పద్మ గత రెండు సంవత్సరాల నుండి ఆహారనాళంలో క్యాన్సర్ వ్యాధితో బాధపడుతుంది. వాళ్ళు నిరుపేదల కావడంతో చికిత్స కోసం ప్రిన్సిపల్ దేవాజ్యోతి తమ సిబ్బంది కలిసి 50 వేలు చందాలుగా వేసుకొని ఆమెకు చికిత్స నిమిత్తం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ చికిత్స నిమిత్తం డబ్బు అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## ముదిగొండలో ఎమ్మార్పీఎస్ అత్యవసర సమావేశం.



ముదిగొండ జూలై 25(ప్రజా జ్యోతి) : మండల కేంద్రమైన ముదిగొండలో పడిశాల నాగేశ్వరావు మాదిగ ఆద్వర్యంలో మండల ఎమ్మార్పీఎస్ అత్యవసర సమావేశం గురువారం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల ఇన్చార్జిలు నూకల నాగేశ్వరావు మాదిగ, లంజపల్లి భద్రం మాదిగ పాల్గొని మాట్లాడారు. మండలంలో ఆయా గ్రామంలోని గ్రామ స్థాయి కమిటీలు త్వరగా పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల కమిటీను కూడా ఏర్పాటు చేసి జిల్లా నాయకత్వానికి పూర్తి వివరాలను ఈ పది రోజుల్లో పంపించాలన్నారు. మండల నాయుకులు యంద్రాతి నాగరాజు మాదిగ, రాయబారపు రాము మాదిగ, నారపొంగు కిరణ్ మాదిగ, రాయబారపు బేబీ రమేష్ మాదిగ, అడపా నాగేంద్రబాబు మాదిగ, నారపొంగు జానీ మాదిగ, కుక్కల నాగరాజు మాదిగ,గోపి శ్రీను మాదిగ, పడిశాల కరుణాకర్ మాదిగ రాయబారపు శ్రీకాంత్ మాదిగ, జొన్నలగడ్డ రవీంద్రబాబు మాదిగ, ఇసంపల్లి వెంకటేశ్వర్లు మాదిగ,ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# కేజీవీబీలో పుస్తకాల పంపిణీ.



కారేపల్లి, జూలై25,(ప్రజా జ్యోతి): వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు పుట్టినరోజు సందర్భంగా గురువారం సింగరేణి మండలం కాంగ్రెస్ నాయకులు సురేందర్ మనియర్, పోలగాని శ్రీనివాసరావు, ఎస్కే తాజుద్దీన్ లు కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు బహుకరణగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా రాందాస్ నాయక్ శుభాకాంక్షలు తెలుపుతూ గౌరవ సూచికంగా విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. పాఠశాలకు సంబంధించిన 120 మంది విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాలు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు అందరూ రాందాస్ నాయక్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మేదరి టోనీ, నాయకులు హనీఫ్, షఫీ, మజీద్ పాష, ఎండి యాకుబ్ అలీ, తోహిద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికి రుణమాఫీ.

**కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్.**



కారేపల్లి, జులై 25, (ప్రజా జ్యోతి : సింగరేణి మండలంలో అర్హులైన రైతులందరికీ రుణ మాఫీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ కిసాన్ కేత్ మండల అధ్యక్షుడు కడియాల సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా లక్ష నుండి మొదలుకొని, లక్షన్నర, ఆ తర్వాత ఆగస్టు 15 లోపు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేస్తుందని అన్నారు. అర్హత ఉండి రుణమాఫీ కాని రైతులు అధైర్య పడవద్దని, వ్యవసాయ అధికారులకు, బ్యాంక్ అధికారులకు తమ పాస్ పుస్తకాలు, వివరాలు చూపిస్తే, వారి సమస్య వెంటనే పరిష్కారం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ కేత్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిలారు అప్పారావు, మైనారిటీ నాయకుడు ఎండి యాకూబ్ అలీ, ఎండోమెంట్ మాజీ చైర్మన్ ఓం ప్రకాష్, సీతారాంపురం గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్ల జగన్నాథం, ఈసాల వెంకటేశ్వర్లు, బద్యా తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ జాతర దుకాణాల వేలం పాటలు.



కారేపల్లి, జూలై 24, (ప్రజా జ్యోతి: సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ తల్లి ప్రాంగణంలో దసరా పండగ సందర్భంగా జరుగు జాతరలో ఏర్పాటు చేయనున్న దుకాణాలకు గురువారం వేలంపాటలు నిర్వహించారు. దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆర్. సమత ఆధ్వర్యంలో దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ వేలం పాటల్లో మిఠాయి అమ్ముకునేందుకు నాగరాజు రూ. 1,42,000,పుట్నాలు పేలాలు అమ్ముకొనుటకు వెంకన్న రూ. 41 వేలు, ఐస్ అమ్ముకునేందుకు అనేని లక్ష్మీ రూ. 30 వేలకు వేలంపాటలో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఈవో కొండకింది వేణుగోపాలచార్యులు, సిబ్బంది పర్సా సాయి, గణితి నారాయణ, మూడు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం కార్యకర్త భౌతిక గాయానికి ఘననివాళులు



పెనుబల్లి, జులై 25 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ నిర్మాణాధ్యక్షులు, పేద ప్రజల కోసం వ్యవసాయ కూలి పోరాటాలు నిర్వహించిన, పోరాటయోధుడు మహమ్మద్ బుధవారం రాత్రి మరణించారు. వారి మరణ వార్త తెలియగానే సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యురాలు మాచర్ల భారతి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్రావు మహమ్మద్ భౌతిక గాయం పై నున్న నాగేశ్వరావు చేతులమీదుగా ఎర్ర జెండా కప్పి, ఘనమైన నివాళులు అర్పించారు. నున్న నాగేశ్వరావు మహమ్మద్ సేవలను గుర్తు చేస్తూ తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని, రజాకార్లతో ఎదురొడ్డి పోరాడిన, విప్లవ నిప్పు కనిక షేక్ మహమ్మద్, మహమ్మద్ తన జీవితం సిపిఎం పార్టీ కొరకు త్యాగం చేసిన త్యాగశీలి, లంకపల్లి గ్రామ కార్యదర్శిగా, సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులుగా, వ్యవసాయ కూలీ పోరాటాలు లంకపల్లి ప్రాంతంలో నిర్మించడంలో ప్రధాన పాత్ర పోషించారు. పోడు సాగుదారులకు అండగా నిలబడినటువంటి మహోన్నతమైన వ్యక్తి, తన జీవితం చివరకు సిపిఎం కోసమే, తన కుటుంబాన్ని ఎర్రజెండా నీడన రక్షణ కవచంగా పనిచేశాడని, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరావు అన్నారు. మహమ్మద్ కు విప్లవ జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరపతి రావు, సిపిఎం మండల నాయకులు గుడిమెట్ల బాబు, కండే సత్యం తదితరులు పాల్గొని మహమ్మద్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, ధైర్యాన్ని తెలియజేశారు. మహమ్మద్ భౌతిక గాయానికి ఘనమైన నివాళులర్పించడం జరిగింది.

# అధ్వానంగా అస్తవ్యస్తంగా గ్రామీణ రహదారులు

**పట్టించుకోని పాలకులు**

**ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు, విద్యార్థులు**




ఎర్రుపాలెం, జులై 25, (ప్రజాజ్యోతి: గత వారం రోజులుగా పడుతున్న వర్షాల వల్ల గ్రామీణ ప్రాంతాలలో మట్టి రోడ్లు అస్తవ్యస్తంగా మారిపోయాయి. జ్వరాలతో పల్లె ప్రజలు పట్టణ ఆసుపత్రికి పరిగెడుతున్నారు. బ్లీచింగ్ పౌడర్ చల్లే నాధుడు కూడా లేడు. స్వాతంత్య్రం వచ్చి 77 ఏళ్ల గడచినా గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మారడం లేదు. హామీలు ఇచ్చేందుకు వస్తున్న నేతలు సైతం రహదారులను చూసి ముక్కున వేలేసుకునే పరిస్థితి ఏర్పడింది. ప్రతీ పల్లెకు రోడ్డు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పల్లె ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదు. మండలంలోని మీనవోలు గ్రామంలో హనుమాన్



మందిర్ వీధి సరైన సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గత వారం రోజులుగా పడుతున్న వర్షాల వల్ల గుంతలమయంగా ఉన్న మట్టిరోడ్లపై బురదలో సాగిస్తున్నా పాలకులు పట్టించుకోవడం లేదు. రోడ్లను బీటీగా మార్చడం అటుంచితే కనీసం గుంతల్లో మొరం వేసి చదును చేయడం లేదు. పట్టణాలతో సమానంగా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాల్సింది పోయి, పల్లె ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలకు ఎన్నికలు వచ్చినప్పుడే గ్రామీణ ప్రాంత ప్రజలు గుర్తుకు వస్తారని మిగతా సమయాల్లో పల్లెల వైపు కన్నెత్తి చూడటం లేదని అందువల్లే అభివృద్ధికి పల్లెలు ఆమడ దూరంలో ఉన్నాయని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామీణ ప్రాంతాలకు పల్లె ప్రజల సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

# కారేపల్లి లో ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు.

**కాంగ్రెస్ నేతలచే ర్యాలీ.**

**బస్టాండ్ సెంటర్ వద్ద కేక్ కటింగ్.**

**మహా అన్నదానం.**

కారేపల్లి, జులై 25, (ప్రజా జ్యోతి: వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ జన్మదిన వేడుకలను గురువారం మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కారేపల్లి బస్టాండ్ సెంటర్ వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్లను పంచిపెట్టారు. స్థానిక వైయస్సార్ విగ్రహం వద్ద నుండి డిజె సౌండ్ తో మండల కాంగ్రెస్ నేతలు భారీ ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ వద్ద భారీ కేకును కట్ చేశారు ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధిలో ఎమ్మెల్యే చేస్తున్న కృషిని కొనియాడారు ప్రజా అవసరాలను గుర్తించి సమస్యల పరిష్కారం తో పాటు వివిధ అభివృద్ధి పనులను సమీక్షిస్తున్న తీరును ప్రశంసించారు. ఎమ్మెల్యేకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ నేతలు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రొట్టెలు పండ్లు, కస్తూరిబావిద్యాలయంలో పిల్లలకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని భారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు ఎంపీపీ మాలోత్ శకుంతల



కిషోర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మాజీ ఎంపీపీ బానోతు దేవులా నాయక్, జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, గుగులోతు శ్రీను నాయక్, కడియాల సుధాకర్, పెదపోయిన ఉమా శంకర్, అడ్డగోడ ఐలయ్య, గుగులోతు భీముడు, మేదర వీర ప్రతాప్ టోనీ, మల్లెల నాగేశ్వరరావు, ధారావత్ వినోద్, హీరాలాల్, నాగళ్ళ జగన్, ఎండి యాకూబ్ అలీ, పోలగాని శీను, ఎండి అనీఫ్, తాజుద్దీన్, వాంకుడోత్ గోపాల్ నాయక్ ,మాజీ సింగరేణి సర్పంచ్ ఆదర్ల స్రవంతి, ఈసాల ఛాయాదేవి, కిలారి అప్పారావు,గుగులోత్ నాగవేణి, చెరుకూరి వెంకటేశ్వర్లు, సాయిని తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మండల పాత కమిటీనే అమలులో ఉంటుంది.


## అందరి ఆమోదంతో త్వరలో నూతన కమిటీఏర్పాటు.




కారేపల్లి, జులై 25 ,ప్రజా జ్యోతి: సింగరేణి మండల భారతీయ జనతా పార్టీ పాత కమిటీనే అమలులో ఉంటుందని, నూతనంగా ఏర్పాటు చేసిన నియామకాలను మండల కమిటీ ఆమోదించడం లేదని సింగరేణి మండల సీనియర్ నాయకులు తురక నారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలో పార్టీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తురక నారాయణ మాట్లాడుతూ జిల్లా పార్టీ ఆదేశాల మేరకు మండలాధ్యక్షుడు దనసరి శ్రీను నిర్ణయానికి అనుగుణంగా గురువారం సింగరేణి మండల కార్యవర్గ సమావేశాన్ని సింగరేణి ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునే విధంగా పార్టీని బలోపేతం దిశగా పనిచేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేసే విధంగా ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందన్నారు. మండల కార్యవర్గం, సీనియర్ నాయకుల ఆమోదం లేకుండానే ఇటీవల ఏకపక్ష నిర్ణయాలతో పదవుల నియామకం ప్రచారం జరుగుతుందని అటువంటిదేమీ లేదని, పాత కమిటీ యధావిధిగా కొనసాగుతుందన్నారు. మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అందరి ఆమోదంతో త్వరలో నూతన కమిటీని ఏర్పాటు చేసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి కల్తి రాంప్రసాద్, నాయకులు, యువమోర్చా, ఎస్సీ, మహిళా, గిరిజన మోర్చా, రైతు మోర్చా అధ్యక్షులు వినోద్, విజయ, జిత్త నాయక్, వడ్డే తిరుపతిరావు, కల్తీ పాండు, సోమందుల రాములు, ఈసం భాస్కర్, తురక కోటేశ్వరరావు, పోతు వీరబాబు, తాళ్లూరు సారయ్య, కరణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా రాష్ట్ర బడ్జెట్..

## కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అడపా అనిల్ చౌదరి..



తల్లాడ, జులై 26 (ప్రజా జ్యోతి న్యూస్) :తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని ఆ పార్టీ జిల్లా యువజన విభాగం నాయకులు అడపా అనిల్ చౌదరి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన బడ్జెట్ పట్ల గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. వ్యవసాయ రంగానికి:72,659 కోట్ల రూపాయలను బడ్జెట్ లో ప్రవేశ పెట్టటం హర్షనీయమన్నారు. అన్ని వరాల ప్రజలకు సమన్వయం కల్పిస్తూ బడ్జెట్ రూపకల్పన చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖకు భారీ నిధులు కేటాయించడంతో తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావుకి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, సత్తుపల్లిశాసన సభ్యురాలు మట్టా రాగమయి దయానందకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వం రుణమాఫీ చేసిన రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి జులై 25 ప్రజా జ్యోతి. ప్రభుత్వం రుణమాఫీ చేసిన అర్హులైన రైతులందరికీ వాటి ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ రఘునాథపాలెం, వి. వెంకటాయపాలెంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం తనిఖీ చేశారు. ప్రభుత్వం రుణమాఫీ చేసిన రైతుల రుణాల రెన్యువల్ ప్రక్రియను పరిశీలించారు. రుణమాఫీ రికార్డులను తనిఖీ చేసిన కలెక్టర్ రుణమాఫీ జరిగిన రైతులందరి రుణాలు త్వరితగతిన రెన్యువల్ చేయాలని, రుణ మాఫీ ఫలాలు సంబంధిత రైతులకు అందేలా చూడాలని అన్నారు. పిఏసీఎస్ పూలింగ్ ఖాతాకు చేరిన మొత్తం సంబంధిత రైతు ఖాతాకు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. 2018 సంవత్సరం కట్ ఆఫ్ గా, 2023 వరకు అవుట్ స్టాండింగ్ లోన్లు పరిగణలోకి తీసుకోవాలన్నారు. వ్యవసాయ విస్తరణ అధికారులు గ్రామాల్లో పర్యటించి రైతులతో ఇంటరాక్ట్ అవ్వాలని, ఎంతమందికి మొదటి విడతలో రుణమాఫీ అయింది, ఎంతమంది డబ్బులు తీసుకున్నది, రానివారికి కారణం వివరించి అవగాహన కల్పించాలన్నారు. మొదటి విడతగా లక్ష రూపాయల వరకు రుణమాఫీ జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలో 57857 మందికి మొదటి విడతలో రుణమాఫీ కాగా, ఇప్పటికి 51000 మందికి జమ అయినట్లు, మిగతా వారికి వివిధ కారణాల వల్ల జమకాలేదని, కారణాలు సరిచేసి, వారి ఖాతాల్లో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, రఘునాథపాలెం మండల వ్యవసాయ అధికారి భాస్కర రావు, డిసిసిబి బ్యాంక్ మేనేజర్ తిరుపతి రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముదిగొండ పిహెచ్సిపై ఐద్వా సర్వే.

## సమస్యల మయంగా ముదిగొండ ప్రభుత్వ ఆసుపత్రి.

### ఐద్వా మండల అధ్యక్షకార్యదర్శి మందరపు పద్మ,పయ్యావుల ప్రభావతి వెల్లడి.



ముదిగొండ జులై 25 (ప్రజా జ్యోతి): మండల కేంద్రమైన ముదిగొండ ప్రాథమిక వైద్యకేంద్రం (పిహెచ్సి)ను అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) మండల కమిటీ గురువారం క్షేత్రస్థాయిలో సందర్శించింది.ఈసందర్భంగా ఆస్పత్రి గదులను పరిశీలించి సమస్యలపై సర్వే నిర్వహించి, వైద్యాధికారి అంకం అరుణాదేవితో మాట్లాడారు. అనంతరం ఐద్వా మండల అధ్యక్షకార్యదర్శి మందరపు పద్మ,పయ్యావుల ప్రభావతి మాటాడుతూ ఆసుపత్రిలో మంచినీటి సౌకర్యం లేదని,మరుగుదొడ్లు మరమ్మత్తులు లేవని,ల్యాబ్ లో రోగులకు వైద్య పరీక్షల సౌకర్యాలు పూర్తిస్థాయిలో లేవన్నారు.రెండవ ఏఎన్ఎంల పోస్టులు ఖాళీగా ఉన్నాయని,కొన్ని మందుల కొరత ఉందన్నారు.గత ఐదేళ్లగా ఆసుపత్రి సమస్యల వలయంలో కొనసాగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లిన పరిష్కారం కావడం లేదని వారు అన్నారు.మధిర ఎమ్మెల్యే,రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క గతంలో ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను పట్టించుకోలేదని, ఆసుపత్రికి వచ్చిన రోగులు తమ దృష్టికి తీసుకువచ్చారని వారు పేర్కొన్నారు.ఇప్పటికైనా జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు స్పందించి పిహెచ్సి సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో ఐద్వా కార్యకర్తలు రమణ,కవిత,నీరజ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలన్నీ త్వరలో పరిశీలిస్తాం.

## ఎమ్మార్వో తహశీల్దార్.



కారేపల్లి, జులై 25, ప్రజా జ్యోతి: : మండల కేంద్రమైన సింగరేణి గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహశీల్దార్ సోనబోయిన సంపత్ కుమార్ గురువారం సందర్శించారు. పాఠశాల పాత భవనం మరమ్మతులు జరుగుతున్న నేపథ్యంతో పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనంలో భాగంగా విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలను స్వయంగా పరిశీలించారు. కూరగాయలు, బియ్యము, ఇతర వంట పదార్థాలను తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటుచేసిన ఆర్వో మినరల్ వాటర్ ప్లాంట్ పరిశీలించి అవసరమైన మరమ్మతులు చేయిస్తానని హామీ ఇచ్చారు. పాత పాఠశాల భవంతికి అమ్మ ఆదర్శ పాఠశాలలో మంజూరైన పనుల గురించి తహశీల్దార్ కు పాఠశాల ప్రత్యేక అధికారి ఝాన్సీ సౌజన్య వివరించారు. నూతన భవనంలో నిర్వహిస్తున్న విద్యార్థుల తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి పలు సమస్యల గురించి అడిగారు. దీంతో విద్యార్థులు డార్మెటరీ, తరగతి గదుల కిటికీలు పెద్దగా ఉండడంతో కోతులు దాడి చేస్తున్నాయని వాటి నుంచి రక్షణ కోసం జాలీ డోర్లను ఏర్పాటు చేయించాలని కోరారు. ఇప్పటికే కోతుల దాడిలో పలువురు విద్యార్థులు గాయపడిన విషయాన్ని తహశీల్దార్ దృష్టికి తీసుకొని వెళ్లారు. పాఠశాలలో స్కావెంజర్ అవసరం ఉన్నదని కేవలం ఒక్క స్కావెంజర్ తో పూర్తిస్థాయి పరిశుభ్రత జరగడంలేదని విద్యార్థిని వాపోయారు. ఈ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తహశీల్దార్ పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వంట పదార్థాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

# జిల్లా కలెక్టరేట్ కు కొత్త హంగులు



ఖమ్మం ప్రతినిధి జులై 25 ప్రజా జ్యోతి. : ఖమ్మం కలెక్టరేట్ లో కొత్తకళ సంతరించుకునే విధంగా ఆవరణలోని గోడలపై పల్లె వాతావరణం ప్రతిబింబించేలా చిత్రాలు వేయించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ నిర్ణయంతో కళాకారులు పనిలో నిమగ్నమైనారు. కళాకారులు వేస్తున్న చిత్రాలను గురువారం కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు.

## గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకుల కార్యాలయంలో టయోటా క్వాలిస్ బహిరంగ వేలం

### వివరాలు తెలిపిన గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకులు విజయలక్ష్మి

ఖమ్మం ప్రతినిధి జూలై 25 ప్రజా జ్యోతి.గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుల కార్యాలయంలో ఈ నెల 30 న ఉదయం 11.00 గంటలకు 2004 సంవత్సర మోడల్ టయోట క్వాలిస్ బహిరంగ వేలం పద్ధతిన అమ్మకానికి ఉంచబడినదని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. వాహనాన్ని ఐడిఓసి ప్రాంగణంలో ఉంచబడినట్లు, సదరు వాహనము తనిఖీని పనిదినాలలో చూసుకోగలరని ఆమె అన్నారు. వేలంలో పాల్గొనే వారు ధరావత్ సొమ్ము రూ. 25 వేలు ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఖమ్మం వారి పేరున డిడి రూపంలో టెండర్ ఫారం నకు జతపర్చి ఈనెల 27, సాయంత్రం 5.00 గంటల లోపు ఖమ్మం ఇప సంచాలకులు కార్యాలయంలో సమర్పించాలని ఆమె తెలిపారు. టెండర్ ఫారం ధర రూ. ఒక వేయిని ఉప సంచాలకులు, గిరిజన సంక్షేమ శాఖ, ఖమ్మం పేరున డిడి/బిసి రూపంలో చెల్లించి, కార్యాలయ పని దినాలలో ఈ నెల 27 వ తేదీ, సాయంత్రం 5.00 గంటల వరకు సీల్డ్ టెండర్ కవర్ పొందవచ్చని ఆమె అన్నారు. మిగతా వివరాలు, నిబంధనలకు ఫోన్ నెం. లు 9059356715, 9441908672 లకు కార్యాలయ పని వేళల్లో సంప్రదించవచ్చని ఉప సంచాలకులు పేర్కొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు మరియు వికలాంగులకు సేవ చేయడమే సఖి సంస్థ లక్ష్యం




### నరాల సత్యనారాయణ

ఖమ్మం జూలై 25 ప్రజా జ్యోతి. సఖి జాతీయ మహిళా మండలి వారి ఆధ్వర్యంలో శ్రీ నరాల సేవ చారిటబుల్ ట్రస్ట్ వారి సమర్పణలో వారి నేతృత్వంలో 55 పేద కుటుంబాలకు వికలాంగులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు . ఈ సందర్భంగా ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ మాట్లాడుతూ పేదలందరికీ సేవ చేయడమే తమ సఖీ జాతీయ మహిళా మండలి లక్ష్యమని , ఇప్పటివరకు ఈ సంస్థల ద్వారా 501 కుటుంబాలకు సహాయం అందించామని 150 మంది పేద విద్యార్థులను ఈ సంస్థ చదివిస్తోందని నిరుపేదలకు వికలాంగులకు తమ సంస్థ అండగా ఉంటుందని , ఒక ఖమ్మం లోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా అలాగే అమెరికా ఆస్ట్రేలియా సింగపూర్ దేశాలలో కూడా తమ సేవా కార్యక్రమాలు విస్తరించాయని తెలుపుతూ , సంస్థలో పనిచేస్తున్న వారందరూ కూడా నిస్వార్థంతో సేవా దృక్పథంతో నిరుపేదలకు సేవను అందించాలని తెలిపారు . ఈ కార్యక్రమానంతరం సంస్థలో నిస్వార్థంతో సేవ చేయడానికి వచ్చిన ఖమ్మం జిల్లా నుండి 100 మంది మహిళలకు ఐడెంటిటీ కార్డ్స్ ని డిస్ట్రిబ్యూషన్ చేశారు . ఈ కార్యక్రమంలో నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య , నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనిక గౌరీ , నేషనల్ కన్వీనర్ కనగంటి నాగమణి , నేషనల్ డైరెక్టర్ ఇటికాల మాధవి , నేషనల్ కో కన్వీనర్ కొలిపాక నాగమణి , నేషనల్ ప్రోగ్రామింగ్ కోఆర్డినేటర్ కనకబండి విజయలక్ష్మి , నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఉప్పెర్ల శ్రీవాణి , నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దామస్వరూప , స్టేట్ వైస్ ప్రెసిడెంట్ లు చావ శాంతి , సింధు , బాజీ , గిరిజ , నాగబత్తుల మంగా దేవి , స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షాహిన్ , నేషనల్ కమిటీ మెంబర్స్ దిరిషాల ఉమా , రణబోతు ఉమా , మహేశ్వరి , మాధవి , నాగమణి , సోనీ , సాజిదా , నేషనల్ అడ్వైజర్ ప్రేమ కుమారి , జిల్లా ప్రధాన కార్యదర్శి సీత , స్టేట్ జాయింట్ సెక్రటరీ చాంద్ బి తదితరులు పాల్గొన్నారు .

# సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన జిల్లా కలెక్టర్ ముజమిల్ ఖాన్





ఖమ్మం ప్రతినిధి జూలై 25 ప్రజా జ్యోతి. : జిల్లాలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల ఆరోగ్య పరిరక్షణ దిశగా హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంకల్పించి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి హెల్త్ ప్రొఫైల్ రూపొందించడం జరిగింది. ఇట్టి ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించడంతో పాటు, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అధికారులు, ఉద్యోగుల హెల్త్ ప్రొఫైల్ రూపకల్పనపై వైద్యాధికారులు కలెక్టర్ సూచనలు చేశారు. ప్రత్యేక వైద్య శిబిరంలో అవసరమైన మేర రిజిస్ట్రేషన్ కేంద్రాలు, శాంపిల్ కలెక్షన్ కేంద్రాలు, ఉద్యోగులు కన్సల్టేషన్ చేసేందుకు వీలుగా వైద్యులను అందుబాటులో ఉంచారు. శిబిరానికి వచ్చిన ప్రతి ఉద్యోగిని వైద్యులు పరీక్షించి, వారి మెడికల్ హిస్టరీ తెలుసుకొని అవసరమైన పరీక్షలు చేశారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో అధికారులు, ఉద్యోగులకు సిబిపి (కంప్లీట్ బ్లడ్ పిక్చర్) పరీక్ష నిర్వహించి హిమోగ్లోబిన్ రక్త కణాల సంఖ్య, తెల్ల రక్త కణాల వివరాలను, ఆర్.బి.ఎస్. (రాండమ్ బ్లడ్ షుగర్) ద్వారా మధు మేహం స్థాయి, ఎల్.ఎఫ్.టి. ద్వారా కాలేయ పనితీరు, ఆర్.ఎఫ్.టి. పరీక్ష ద్వారా కిడ్నీల పనితీరు, థైరాయిడ్ ప్రొఫైల్ లిపిడ్ ప్రొఫైల్ పరీక్షలు, ఈసీజీ, కాల్షియం, బి12, డి3 మొదలగు పరీక్షలను నిర్వహించడం జరిగింది. పరీక్షల ద్వారా వచ్చిన ఫలితాలు వారి వారి మొబైల్ లకు వాట్సాప్ ద్వారా పంపడం, ఫలితాల ప్రకారం పాటించాల్సిన డైట్ వివరాలు, చేయాల్సిన మెడిటేషన్, తీసుకోవాల్సిన మందులపై వైద్య నిపుణులతో అవసరమైన సహకారం, సలహాలను అందజేయడం జరుగుతుంది. గురువారం నాటి ప్రత్యేక వైద్య శిబిరానికి 287 మంది పురుష, 140 మంది మహిళా ఉద్యోగులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. ఇందులో 102 మందికి మధుమేహం, బీపీ పరీక్షలు, 85 మందికి ఈసీజి పరీక్షలు నిర్వహించారు. 346 మందికి వివిధ పరీక్షల నిమిత్తం రక్త నమూనాలు సేకరించారు. ఈ సందర్భంగా అధికారులు, ఉద్యోగులు మాట్లాడుతూ, తాము ఆరోగ్యవంతంగా ఉండేలా, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు జిల్లా కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు. వైద్య పరీక్షల వలన వైద్య అధికారుల సూచనలతో భవిష్యత్తులో ఎటువంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అన్ని జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉంటూ, తమ విధులను సమర్థవంతంగా నిర్వహించగలుగుతామని అన్నారు. ఉద్యోగుల ఆరోగ్య నిమిత్తం ప్రత్యేక శ్రద్ధతో జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గతంలో సైతం పరీక్షలు నిర్వహించామని ప్రస్తుతం మరో సారి జిల్లా ఆసుపత్రిలో పని చేసే ఫిజిషియన్ తో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరానికి కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, ఇంచార్జ్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, డిఆర్డీవో సన్యాసయ్యలు, అధికారులు, ఉద్యోగులందరూ వినియోగించుకున్నార ని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్ గౌడ్ లు తెలిపారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, జిల్లా ఆసుపత్రి ఫిజిషియన్లు, గైనకాలజిస్టులు, వివిధ విభాగాల స్పెషలిస్టులు, వైద్యాధికారులు, మెడికల్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఇన్స్పైర్ మానక్ అవార్డుల గోడ ప్రతులను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్






ఖమ్మం ప్రతినిధి జూలై 25 ప్రజా జ్యోతి. పాఠశాల స్థాయి విద్యార్థులలో వైజ్ఞానిక సాంకేతిక అంశాలపై ఆసక్తిని పెంచడం, విద్యార్థులలో సృజనాత్మకత ఆలోచనలు పెంపొందించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ఇన్స్పైర్ మానక్" అవార్డులను అందజేస్తుందని, విద్యార్థుల ఆలోచనలకు ఇది ఒక వేదికగా వుంటుందని, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో ఇన్స్పైర్ మానక్ కు సంబంధించిన ప్రచార గోడ పత్రులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాల ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల్లో చదివే 6 -10వ తరగతి విద్యార్థుల నుంచి తప్పనిసరిగా ఐదు నామినేషన్లు పంపించి, విద్యార్థులను రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయ్యేలా ఆయా పాఠశాల ప్రధానోపా ధ్యాయులు,గణిత, సైన్స్ ఉపాధ్యాయులు ప్రోత్సాహించాలన్నారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 2024-25 సంవత్సరానికి గాను, "ఇన్స్పైర్ మానక్" అవార్డులకు జిల్లాలోని విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు, విద్యార్థులు తమ సృజనాత్మకమైన ప్రాజెక్టులను ఆన్లైన్లో నమోదుచేయడానికి గాను ప్రతి పాఠశాలలో ఒక ఐడియా బాక్స్ కచ్చితంగా ఏర్పాటుచేసి విద్యార్థుల యొక్క ఆలోచన ఆధారంగా, వాటిలో ఐదు అత్యున్నతమైన ప్రాజెక్టు ఆలోచనలు ఎంపికచేసి సెప్టెంబర్ 15 తేదీ వరకు విద్యార్థుల ప్రాజెక్ట్ వివరాలను www.inspireawards-dst-gov.in వెబ్సైట్లో ఇప్పటికే రిజిస్ట్రేషన్ చేసుకున్న తమ పాఠశాల లాగిన్ ద్వారా గడువు తేదీలోపు (15సెప్టెంబర్, 2024) నమోదు చేయాలని ఆయన తెలిపారు. అవార్డుకు ఎంపికైన ప్రతి విద్యార్థి ప్రదర్శనలో తమ ప్రాజెక్టు తయారికిగాను పదివేల రూపాయలు పారితోషికం ఇవ్వడం జరుగుతుందని, అదేవిధంగా జాతీయస్థాయికి ఎంపిక అయినట్లయితే 20 వేల రూపాయల వరకు ప్రాజెక్టును మెరుగుపర్చుటకు కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ నిధులను కేటాయిస్తుందని కలెక్టర్ అన్నారు. ఇన్స్పైర్-మనాక్ అవార్డ్ ఆన్లైన్లో నమోదు చేసే విషయంలో సందేహాలు ఉంటే జిల్లా సైన్స్ అధికారి దుస్సా జగదీశ్వర్ ను 9440354528 చరవాణి ద్వారా సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సైన్స్ అధికారి జగదీశ్వర్, ఇన్స్పైర్-మనాక్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# తరుణ దీర్ఘకాలిక రోగాలకు హోమియోపతిలో సంపూర్ణ చికిత్స

### డాక్టర్ కేర్ హోమియోపతి ' ఖమ్మం జిల్లా వైద్యులు డాక్టర్స్ సులోచన , కిరీటి , గణేష్





ఖమ్మం జులై 25 ప్రజా జ్యోతి. హోమియోపతి వైద్యం అనేది తరుణ , దీర్ఘకాలిక రోగాల నివారణ చికిత్సల్లో అత్యంత ప్రభావవంతమైన మార్గం అని ఇది వ్యక్తిని సంపూర్ణంగా పరిశీలించి , ఆత్మీయ , మానసిక , శారీరక లక్షణాల ఆధారంగా నిర్దేశించబడిన చికిత్సా విధానాలను అనుసరిస్తుందని. ఈ ప్రత్యేక పద్ధతిలో కాన్‌స్టిట్యూషనల్ , మియాస్మాటిక్ చికిత్స , బహు కారక పద్ధతి , జీవన స్థల పరిశీలనాలతో కూడిన పరిరక్షణను పరిగణలోకి తీసుకుంటారని డాక్టర్స్ సులోచన , కిరీటి , గణేష్ లు పేర్కొన్నారు . రోగి యొక్క ప్రత్యేకతలను అర్థం చేసుకొని సరిపడే మందులను సూచించడం ద్వారా చికిత్స నిర్వహించబడుతుందని , ఈ విధానమైన చికిత్స సమర్థవంతంగా , సమగ్రంగా పని చేస్తుందని , హోమియోపతి జీన్స్ ద్వారా పొందిన దీర్ఘకాలిక పీడితాలను కూడా పరిగణలోకి తీసుకుంటుందని మియాస్మాటిక్ చికిత్స ఈ రుగ్మతలను గుర్తించి , నివారిస్తుందని అన్నారు . తద్వారా ప్రస్తుతం ఉన్న సమస్యను మాత్రమే కాకుండా, భవిష్యత్తులో రోగం పునరావృతం కాకుండా చేస్తుందని వైద్యులు పేర్కొన్నారు . పుట్టినప్పటి నుండి ఇప్పటి వరకు జరిగిన ముఖ్యమైన సంఘటనలను పరిగణలోకి తీసుకుని , వీటివల్ల వ్యక్తి యొక్క శారీరక , మానసిక ఆరోగ్యం ప్రభావితమవుతుంది . ఉదాహరణకు భయంకర అనుభవాలు లేదా ముఖ్యమైన జీవన మార్పులు వ్యక్తి ఆరోగ్యం పై ప్రభావం ఉందన్నారు . వ్యక్తి నివసించే%అ%, చదివే , పనిచేసే పర్యావరణం వారి ఆరోగ్యం పై ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని ఈ వైద్యం గృహం , పాఠశాల , కార్యాలయాల్లోని పర్యావరణ ప్రభావాలను పరిశీలిస్తుందని భావోద్వేగాలు , అనుభూతులు రోగి యొక్క భావోద్వేగ పరిస్థితి నిర్ధారణ చికిత్సలో కీలక పాత్ర పోషిస్తుందని . రోగి యొక్క భావోద్వేగ స్థితిని అర్థం చేసుకోవడం ద్వారా , హోమియోపతి వైద్యులు శారీరక భావోద్వేగ లక్షణాలను పరిష్కరించే మందులను ఎంచుకుంటారు అని తెలిపారు వైద్యులు . రోగం యొక్క మూల కారణాన్ని నిర్ధారించడంలో హోమియోపతిలో ఎంతో ముఖ్యమైనది . ఇది శారీరక వ్యాధి , భావోద్వేగ కలత , లేదా బయట ప్రభావాలు కావచ్చు . హోమియోపతి వైద్యంలో రోగి అందించిన అన్ని లక్షణాలను పరిగణలోకి తీసుకుంటారు . కేవలం రోగ చరిత్రనే కాకుండా , రోగానికి కారణమవుతున్న అంశాలను కూడా పరిశీలిస్తారు . రోగి యొక్క ఇష్టాలు , అనిష్టాలు , నిద్రా , ఆహారం , వ్యాయామం , అలవాట్లు మొదలైన విషయాలను పరిగణలోకి తీసుకుని చికిత్సను అనుసరిస్తారు . రోగి యొక్క ఇష్టాలు , అనిష్టాలు , నిద్ర పద్ధతులు , ఆహార అలవాట్లు , వ్యాయామం , జీవన శైలి పరిశీలించబడతాయి . వీటిని పరిగణలోకి తీసుకొని రోగికి సరిపడే మందులను సూచిస్తారు . తదుపరి తరాలకు వ్యాధులు రాకుండా చేస్తుంది . జన్యు వ్యాధులను నివారించడం ద్వారా రోగిని ఆరోగ్యవంతంగా ఉంచడమే కాకుండా , వారి భవిష్యత్తు తరాలకు కూడా ఆరోగ్యకరమైన జీవితం అందిస్తుందని అన్నారు .

# అధర్మం ఓడింది ధర్మం గెలిచింది

### బేడ బుడగ జంగం ఖమ్మం జిల్లా ప్రెసిడెంట్ గురుజీ పస్తం సహదేవ రాజు సుదీర్ఘకాలం పోరాటంలో విజయం సాధించినందుకు శుభాకాంక్షలు తెలిపిన లాయర్లు : స్వామి రమేష్ కుమార్ , యర్రం జ్ఞానేష్




ఖమ్మం లీగల్ జులై 25 ప్రజా జ్యోతి. గురూజీ పస్తం సహదేవరాజు అతని కుటుంబ సభ్యులు సన్నిహితుల సమక్షంలో ఏర్పాటు చేసిన సమావేశంలో గురూజీ సహదేవరాజు మాట్లాడుతూ తన పెద్ద కోడలు మామిళ్ళమ్మ తమపై అక్రమంగా అన్యాయంగా కేసులు వేసి గత 16 సంవత్సరాలుగా తమ కుటుంబాన్ని ఎంతో మానసిక వేదనకు గురి చేసిందని , ఆమె తన తల్లిదండ్రులతో అన్నదమ్ములతో మరియు అనుచరులతో కలిసి తమపై తప్పుడు కేసులను పెట్టి బెదిరించి అనేక విధాలుగా ఆర్థికంగా నష్టపరిచి , ఎంతో మానసికంగా గురిచేసి బాధించారని తెలిపారు . అయితే కేసు పూర్వపారాలను అన్నిటిని పరిశీలించిన జడ్జి బెక్కం రజిని న్యాయస్థానంలో న్యాయవాదులైన స్వామి రమేష్ కుమార్ , యర్రం జ్ఞానేష్ ల వాదనలు విన్న న్యాయస్థానంలో తమాకు అనుకూలంగా తీర్పు వచ్చిందని ఆ కేసులను కొట్టివేస్తూ తీర్పునివ్వడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని 16 సంవత్సరాల సుదీర్ఘమైన న్యాయపోరాటంలో న్యాయమే గెలిచిందని తెలిపారు . గురూజీ సహదేవరాజు కుమారుడు దుర్గాప్రసాద్ మాట్లాడుతూ తన భార్య గత 16 సంవత్సరాలుగా తమ కుటుంబం పై అనేక రకాల తప్పుడు ఆరోపణలతో తప్పుడు కేసులు పెట్టి , పోలీస్ స్టేషన్ చుట్టూ కోర్టుల చుట్టూ తిప్పిందని కుల పెద్దలు , గ్రామ పెద్దలు ఎంత చెప్పినా వినకుండా , వాళ్ళు ఏదన్నా సరే కోర్టులోనే తేల్చుకుంటామని అన్నదని , అంతేకాకుండా తన కుటుంబాన్ని కించపరిచి అవమానపరిచి సోషల్ మీడియాలో మిగతా వాటిల్లో తమ గురించి తప్పుడు ప్రచారం చేశారని తప్పుడు సాక్ష్యాలతో తమ కుటుంబాన్ని వాళ్ళ నేరస్తులుగా చేయాలని చూసినా సాక్షాదారాలన్నిటినీ పరిశీలించిన జడ్జి వాళ్ళు వేసిన కేసులు కొట్టివేయడం తమాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని , తమ తరపు న్యాయపోరాటం చేసిన న్యాయవాదులకు అదేవిధంగా న్యాయమైన తీర్పు ఇచ్చినటువంటి జడ్జికి మరియు కుల పెద్దలకు , నాయకులకు శ్రేయోభిలాషులకు మిత్రులకు పేరుపేరునా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు .

# సంక్షేమం, వ్యవసాయ శాఖ కేటాయింపులు సంతృప్తికరం

### విద్య, వైద్యం, సాగునీటి రంగాలకు నిధులు పెంచాల్సింది.

### బడ్జెట్ పై సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



ఖమ్మం జులై 25 ప్రజా జ్యోతి. రాష్ట్ర బడ్జెట్లో సంక్షేమం, వ్యవసాయ రంగ కేటాయింపులు సంతృప్తికరంగా ఉన్నాయని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. గురువారం శాసనసభలో ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టివిక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆయన స్పందించారు. సంక్షేమానికి రూ.40వేల కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.72,669 కోట్లు కేటాయించడం ఆహ్వానించదగినదే అయినా మారిన పరిస్థితుల్లో మరిన్ని నిధులు కేటాయించాల్సి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకున్న పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వమే వ్యవసాయ రంగాన్ని ఆదుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. సాగునీటి రంగానికి మరింతగా నిధులు పెంచాల్సి ఉందని ప్రసాద్ అభిప్రాయపడ్డారు. గత పదేళ్ల కాలంలో యావత్ తెలంగాణ నిధులన్ని కాళేశ్వరానికే మళ్లించడంతో అనేక ప్రాజెక్టులు నిధులు లేక అసంపూర్తిగా ఉన్నాయని ఈ ప్రభుత్వమైనా పూర్తి చేసేందుకు నిధులు కేటాయించాలని ప్రసాద్ కోరారు. గృహజ్యోతి, ఉచిత బస్సు, మహిళా శక్తి పథకాలకు నిధులు కేటాయించడం ఆహ్వానించదగిన పరిణామమన్నారు. విద్యా రంగానికి, ఇందిరమ్మ గృహ నిర్మాణాలకు కేటాయింపులు పెంచాలని ప్రసాద్ కోరారు. గత ప్రభుత్వం చేసిన అప్పులే ఇప్పుడు రాష్ట్రానికి శాపాలుగా మారాయని, వడ్డీ చెల్లింపులకే ఎక్కువ మొత్తం ఖర్చు చేయాల్సి వస్తుందని ఆయన తెలిపారు. రాష్ట్ర అప్పు పెరుగుతుండడం ఆందోళనకరమైన విషయమని రూ. 75,877కోట్ల అప్పు భవిష్యత్తు తరాలపై తీవ్ర ప్రభావం చూపడంతో పాటు అభివృద్ధికి ఆటంకంగా మారుతుందని ప్రసాద్ అభిప్రాయపడ్డారు.


# గ్రామాల్లో వీధిలైట్లు సోలార్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయండి....మట్టా.

### సింగరేణి పీ ఓ ని కోరిన మట్టా.



సత్తుపల్లి జులై25 ప్రజా జ్యోతి ఆర్ సి.: సత్తుపల్లి జె.వి.ఆర్.ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ప్రహ్లాద ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గురు వారం పలు సమస్యలు తీర్చాలని కలిశారు. ఈ సందర్భంగా లారీ యజమానులు సరైన లోడింగ్ లేక ఎన్నో రోజుల నుండి ఇబ్బందులు పడుతుంటే వారికి న్యాయం చేయాలని, కిరాయిలు లేకుంటే బండి కిస్తీలు కట్టలేర ని ,కుటుంబ పోషణ కూడా కష్టంగా ఉంటుందని వారికి న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా సింగరేణి ప్రభావిత ప్రాంతాలలో సోలార్ వీధిలైట్లు, సోలార్ వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేంసూర్ మండలంలో చాకలి చౌడవరం దగ్గర వీధిలైట్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడటంతో గమనించిన మట్టా సింగరేణి దృష్టికి తీసుకెళ్లారు తక్షణమే వాటిని వేయాలని సూచించారు. ఆయన వెంట భీమిరెడ్డి సుబ్బారెడ్డి, దోమ ఆనంద్ బాబు, భరత్, రమేష్, మట్ట చెన్నారావు, సారధి రెడ్డి, గణేష్, లారీ యజమానులు రమేష్ రెడ్డి, కిజర్ తదితరులున్నారు.

# భట్టి విక్రమార్క బడ్జెట్ భళా, బండారు



ఎర్రుపాలెం, జూలై 25, ప్రజాజ్యోతి :తెలంగాణరాష్ట్రం లో ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశ పెట్టిన బడ్జెట్ చాలా జన రంజకమైన బడ్జెట్ గా ఉందని ఎర్రుపాలెం మండల ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు పేర్కొన్నారు. రాష్ట్రం లో అధికభాగం జనాభా చిన్న సన్నకారు రైతులు వ్యవసాయ రంగంపై జీవనం కొనసాగిస్తున్నారు. బడ్జెట్ లో సింహభాగం వ్యవసాయ శాఖ కు అధిక ప్రాధాన్యత ఇవ్వడం సంతోష దాయకం అన్నారు. ఎస్సి, ఎస్టి, బీసీ, మైనార్టీ కుల, పేద వర్గాలకు సంబంధించి ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, విధ్యా, వైద్యం పై అధిక ప్రాధాన్యత ఇస్తూ అన్ని వర్గాల ప్రజలకు ఆమోదయోగ్యమైన బడ్జెట్ గా అభివర్ణిస్తూ ముఖ్యమంత్రి కి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు.

# సేవలాల్ సేన ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గా బోడ సాయి నాయక్ నియామకం



ఖమ్మం జిల్లా 25 ప్రజా జ్యోతి. : ఖమ్మం జిల్లాలో ఇటీవలె జరిగిన సేవాలాల్ సేన జిల్లా సదస్సులో జిల్లా ప్రధాన కార్యదర్శి గా బోడ సాయి నాయక్ ను నియమిస్తూ నియమక పత్రాన్ని జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్ , సేవాలాల్ సేన రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ , సేవలాల్ సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ శ్రీకాంత్ నాయక్ కుల చేతుల మీదగా నియామక పత్రాన్ని అందుకున్నారు . ఈ సందర్భంగా హెచ్ సురేష్ నాయక్ , పృథ్వి నాయక్ , బద్రునాయక్ , రాజు నాయక్ , సుశీల భాయ్ , కిషన్ నెహ్రూ నాయక్ తదితరులు నూతన ఉపాధ్యక్షులకు శుభాకాంక్షలు తెలిపారు .

## పోగొట్టుకున్న బంగారు గొలుసు అందజేత.



సత్తుపల్లి జులై25 ప్రజా జ్యోతి ఆర్ సి.: పోగొట్టుకున్న బంగారపు గొలుసులు ను తిరిగి బాధితురాలికి అందజేసిన సంఘటన సత్తుపల్లి పట్టణంలో గురువారం చోటు చేసుకుంది. బాధితురాలు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి లోని యాతాలకుంట గ్రామానికి చెందిన వాసం సంధ్య, మీనా కుమార్ భార్య భర్తలు మధ్యాహ్నం వారి కుటుంబ అవసరాల నిమిత్తం 16 గ్రాముల గొలుసు ను తాకట్టు పెట్టేందుకు పాత బస్టాండ్ కు వచ్చారు. వారికి ఫోటోలు అవసరం ఉండటంతో వెంకట్ ఫోటో స్టూడియో లోకి వెళ్లి ఫోటోలు దిగారు, ఈ క్రమంలో బ్యాగ్ లో ఉన్న బంగారపు గొలుసు స్టూడియోలో పడిపోయింది. తరువాత బ్యాగు చూసుకున్న ఆమె దిక్కుతోచని స్థితిలో ఉంటే స్టూడియో యజమాని వెంకట్ చూసి ఆ బంగారపు గొలుసుని కాంగ్రెస్ లీడర్ కమల్ పాష, ఆర్యవైశ్య సంఘం యువజన నాయకుడు బస్సు చిన్న వెంకటేశ్వరరావు తో కలిసి బాధితురాలికి అందజేశారు. 1.5 లక్షల విలువ గల గొలుసు పోయి దొరకటంతో బాధ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## బాధ్యతతో విధులు నిర్వర్తించండి... డాక్టర్ మట్టా



సత్తుపల్లి జులై 25 ప్రజా జ్యోతి ఆర్ సి.: సింగరేణిలో ఇటీవల సెక్యూరిటీ గార్డులు గా జాయిన్ అయిన వారిని గురువారం రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ వారిని కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీకు ఇచ్చిన బాధ్యత ఖచ్చితంగా నెరవేర్చాలని, సంస్థకు మంచి పేరు తీసుకురావాలని, క్రమశిక్షణ కలిగి ఉండాలని, మీకు సంస్థలో ఇచ్చిన పనిని పూర్తిగా పూర్తిచేయాలని కోరారు. ఆయన వెంట భిమిరెడ్డి సుబ్బారెడ్డి, ఆనందబాబు, గణేష్ తదితరులున్నారు.

## వన మహోత్సవం లో భాగంగా అపార్ట్మెంట్ ఆవరణలో మొక్కలు నాటిన కమిటీ సభ్యులు



**ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు**

ఖమ్మం జూలై 25 ప్రజా జ్యోతి. :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం- 75 లో భాగంగా గురువారం ఉదయం 53వ డివిజన్ గట్టయ్య సెంటర్ లోని శ్రీనిలయం అపార్ట్మెంట్ ముందు అపార్ట్మెంట్ కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన వన మహోత్సవం కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మొక్కలను విరివిగా పెంచి పర్యావరణాన్ని పరిరక్షించాలని అన్నారు. మానవాళి కావాల్సిన ఆక్సిజన్ మొక్కల నుండే లభిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వీలైనన్ని మొక్కలను నాటి భవిష్యత్తు తరాలకు బంగారు బాటలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కడవెండి వేణుగోపాల్, సత్యనారాయణ, నన్నెబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఐ యన్ టీ యు సీ అంగన్వాడీ రాష్ట్ర కమిటీ జనరల్ బాడీ సమావేశం



ఖమ్మం జూలై 25 ప్రజా జ్యోతి. : స్థానిక సంజీవ రెడ్డి భవన్ లో ఇందిరా ప్రియదర్శిని రాష్ట్ర అంగన్వాడీ టీచర్స్, వర్కర్స్ యూనియన్ ఐ యన్ టీ సీ అనుబంధం సమావేశం లో రాష్ట్ర అధ్యక్షురాలు డి. విజయ కుమారి, ఐ యన్ టీ యు సీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కొత్త సీతారాములు, మరియు రాష్ట్ర గౌరవ అధ్యక్షురాలు కొండా పద్మ, జిల్లా అధ్యక్షురాలు ఉల్లంగి పద్మ, రాష్ట్ర ఆర్గనైజషన్ సెక్రటరీ సామినేని భవాని, వైస్ ప్రెసిడెంట్ దగ్గుపాటి శాంతారాజ్యం, వల్లభి యస్ వి నాగమణి, గుండపనేని నాగమణి మొదలగు వారు పాల్గొని... జిల్లా అధ్యక్షురాలు మాట్లాడుతూ.... రాష్టం లో అంగన్వాడీలు పని భారం పెంచారు. ఖర్చులు పెరిగి, కుటుంబ పోషణకు జీతం సరిపోవడం లేదన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ లను ఆదు కోవాలని రాష్ట్ర కమిటీ తరుపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, మంత్రి వర్యులు సీతక్క గారికి ప్రత్యేక విజ్ఞప్తి చేయడం జరిగింది. ఇప్పుడున్న పరిస్థితులకు అంగన్వాడీ టీచర్స్ కనీస జీతం 30వేలు, ఆయాలకు 15వేలకు పెంచాలని, హెల్త్ కొరకు ఈ యస్ ఐ హాస్పిటల్ సౌకర్యం కల్పించాలని కోరారు. కొండా పద్మ మాట్లాడు తూ... రాష్ట వ్యాపితం గా 60వేల మంది అంగన్వాడీ టీచర్స్ పని చేస్తున్నారని, వీరందరిని ప్రభుత్వ ఉద్యోగులలగా గుర్తించాలని పద్మ కోరారు. జిల్లా అధ్యక్షురాలు ఉల్లంగి పద్మ మాట్లాడుతూ.. జిల్లా లో అంగన్వాడీలను అధిక పని భారం చేస్తూ, అధిక పని గంటల ద్వారా టీ ఏ, డీ ఏ లను కల్పించాలని కోరడం జరిగింది. ఐ యన్ టీ యు సీ కొత్త సీత రాములు మాట్లాడుతూ జిల్లా అంగన్వాడీ టీచర్స్ ఇతర పార్టీ వారు చెప్పే మాయ మాటలు నమ్మవద్దని, సంఘటితం గా ఐ యన్ టీ యు సీ సభ్యులు గా చేరి, సామారస్య పూర్వకంగా హక్కులు సాదించుకోవాలని, సంఘాన్ని బలోపేతం చేయాలనీ రాష్టం లోనే ఖమ్మం జిల్లా ఆదర్శం గా అంగన్వాడీ పని చేయాలనీ కోరారు. రాష్ట ఆర్గనైజషన్ సెక్రటరీ సామినేని భవాని మాట్లాడుతూ... అంగన్వాడీ కేంద్రాలలో గందరగోళం చేసే అంగన్వాడీ లను సీనియర్స్ అంగన్వాడీ టీచర్స్ ను వయసు తో సంబంధం లేకుండా, ఎక్సమినేషన్ లేకుండా ప్రమోషన్ ఇవ్వాలని కోరారు యన్ హెచ్ టీ యస్, పోషణ యాప్ లను రద్దు చేయాలన్నారు. డ్యూటీ లో ఉండీ పని చేస్తూ చనిపోయిన వారి కుటుంబానికి ఆర్థికంగా సహాయం గా 10 లక్షలు, ఆయాల కుటుంబానికి 5 లక్షలు ఎక్సగ్రీసియా ఇవ్వాళన్నారు.

# రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి

**విద్య రంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ ఖమ్మంలో పిడిఎస్యు ఆందోళన**



ఖమ్మం జూలై 25 ప్రజా జ్యోతి. :తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 7.31% నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ ఖమ్మం జిల్లా కేంద్రంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు అనంతరం ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా. పి డి ఎస్ యు ఖమ్మంజిల్లా ప్రధాన కార్యదర్శి జి మస్తాన్ మాట్లాడుతూ విద్యారంగానికి రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో కలిసి మాట్లాడిన కూడా, మంత్రులకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చిన వీటిని పట్టించుకోకుండా ఏకపక్షంగా విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర బడ్జెట్ లో ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి 100 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఉస్మానియా యూనివర్సిటీని పూర్తిస్థాయి ప్రక్షాళన చేయడానికి సుమారు 500 కోట్లకు పైగా ఖర్చవుతుందని మేధావులు, విద్యావేత్తలు ముఖ్యమంత్రి గారికి సూచించారని కానీ రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలకు కలిపి వాటి అభివృద్ధి పేరిట కేటాయించిన 500 కోట్లు ఏ మూలకు సరిపోతాయో ముఖ్యమంత్రి సమాధానం చెప్పాలన్నారు. ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలోనే జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం నేటి రాష్ట్ర బడ్జెట్ సమావేశాల ప్రసంగంలో ఆ ఊసే ఎత్తకపోవడం దుర్మార్గమన్నారు. తక్షణమే రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యకు 30% నిధులు కేటాయించాలని, ఉస్మానియా యూనివర్సిటీ అభివృద్ధికి 5వందల కోట్లు, మిగితా యూనివర్సిటీల అభివృద్ధికి ఒక్కో యూనివర్సిటీకి నేను 2వందల కోట్ల రూపాయలను కేటాయించాలని, జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థి, నిరుద్యోగుల ఆందోళనలను ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు... ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు ఆర్కే రవికుమార్, శ్రీకాంత్ సంపత్ , స్వాతి ముఖేశ్వరి వైష్ణవి విద్యార్థులు పాల్గొన్నారు..

# మూడవ తరగతి వరకు అంగన్వాడికి అనుసంధానం చేయడం సరైంది కాదు

**సెమి రెసిడెన్షియల్ విధానాన్ని స్వాగతిస్తున్నాం**

**టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి**



ఎర్రుపాలెం, జులై 25, ప్రజాజ్యోతి : పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడీకి అనుసంధానం చేయడం సరైనది కాదని, విద్యార్థులకు పునాది మూడో తరగతి వరకు సరైన విద్య అందకపోతే భవిష్యత్తులో విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని జిల్లా కార్యదర్శి నాగూర్ వలి అన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాంపెయిన్ లో పాల్గొన ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం సెమిరెసిడెన్షియల్ విధానాన్ని ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నందున ఇట్టి విధానాన్ని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ స్వాగతిస్తుందని తెలియజేశారు. మండలంలో వివిధ పాఠశాలల్లో ఈ సంవత్సరం సభ్యత్వం క్యాంపెయిన్ జరుగుతుందని తెలియజేశారు. డీఎస్సీ పరీక్షలు జరుగుతున్నందున త్వరగా పరీక్ష ఫలితాలు ప్రకటించి, నియామకాలు చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు అనుమోలు కోటేశ్వరరావు, మండల అధ్యక్షులు బండారు నాగరాజు, ఉపాధ్యక్షులు కంచర్ల శ్రీనివాసరావు, కోశాధికారి లంకా నాగేశ్వరరావు, కార్యదర్శులు నీలం అజయ్ కుమార్, రవికుమార్, బి రమేష్ బాబు పాండురాజు, శశిధర్ నాయక్, దొండపాటి రమేష్, బండారుపల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలకు స్వయంప్రతిపత్తి (అటానమస్ )హోదా






ఖమ్మం ఎడ్యుకేషన్ జూలై 25 ప్రజా జ్యోతి. : 33 సంవత్సరాల అవిరళ కృషి, సుదీర్ఘ అనుభవంతో నాణ్యమైన ఉన్నత విద్యకు కేర్ ఆఫ్ అడ్రస్ గా నిలిచిన కవితా మెమోరియల్ డిగ్రీ కళాశాలకు యుజిసి ద్వారా స్వయం ప్రతిపత్తి (అటానమస్ )హోదా లభించింది. ఇప్పటివరకు ఖమ్మం జిల్లాలో ఎస్ ఆర్ ఎన్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ కళాశాలకు మాత్రమే ఈ హోదా కలిగి ఉంది. ఇప్పుడు మొదటిసారిగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే స్వయం ప్రతిపత్తిని సాధించినమొట్టమొదటి ఏకైక ప్రైవేటు డిగ్రీ కళాశాల గా కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల.

1991లో స్థాపించిన కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల అప్పట్లోనే కంప్యూటర్ సైన్స్ ను డిగ్రీ స్థాయిలో అందుబాటులోకి తెచ్చింది. అంతేకాకుండా జిల్లాకు ఎంసీఏ కోర్స్, ఒకేషనల్ డిగ్రీ కోర్స్ లైన బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ, డాటా సైన్స్, బి బి ఏ లను కూడా అందుబాటులో తెచ్చింది. తమ కళాశాలలోని వసతులను, విద్యాబోధన పద్ధతులను,పాస్ పర్సంటేజ్,విద్యార్థుల నైపుణ్యాలను జాతీయ అంతర్జాతీయ స్థాయిలో వారి విజయాలను జాతీయస్థాయి లో రెండు రోజులు జాతీయస్థాయి ప్రొఫెసర్ల చే మదింపు చేసి 2021 వ సంవత్సరంలో నాక్ గ్రేడింగ్ సాధించిన మొట్టమొదటి ప్రైవేట్ డిగ్రీ కళాశాల కవితా మెమోరియల్. జాతీయ స్వయంప్రతిపత్తి హోదా చట్టం 2023 ద్వారా స్వయంప్రతిపత్తి హోదా కోసం గత విద్యా సంవత్సరం కళాశాల దరఖాస్తు చేసుకుంది. ఎన్నో దశల వడపోతుల తర్వాత ఎక్స్పర్ట్ కమిటీ తనిఖీల తర్వాత, కాకతీయ యూనివర్సిటీ ఆమోదంతో, స్వయం ప్రతిపత్తి హోదాను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ 2024-2025 విద్యా సంవత్సరం నుంచి ఐదు సంవత్సరాల పాటు అటానమస్ హోదాను కల్పిస్తూ అనుమతులు ఇచ్చింది. ఇంతటి చారిత్రాత్మకమైన విజయం పట్ల కళాశాల చైర్మన్ శ్రీ ఎం.నిరంజన్ రెడ్డి సెక్రటేరియట్ కరస్పాండెంట్ గౌరవనీయులు కోట అప్పిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రుల సహకారంతో, కాకతీయ యూనివర్సిటీ వారి గైడెన్స్ లో ఈ ఘనత సాధించినట్లు వారు తెలియజేశారు.

కోర్సుల వివరాలు కళాశాలలో సుమారు 2300 మంది విద్యార్థులు డిగ్రీ %ఽ% పీజీ కోర్సులు అభ్యసిస్తున్నట్టు, డిగ్రీ స్థాయిలో బీఎస్సీ, బిఏ, బీకాం, బి బి ఏ,బి సి ఎలతో పాటు ఉపాధి కల్పన కోర్సులైన బీఎస్సీ డేటా సైన్స్ బి బి ఏఈ కామర్స్ లాజిస్టిక్స్ లతోపాటు బీఎస్సీ కంప్యూటర్స్ హానర్స్ కోర్స్ , నాలుగు సంవత్సరాల బీఎస్సీ బయో మెడికల్ సైన్స్ మరియు బీకాం ఫైనాన్స్ కోర్సులు కూడా త్వరలో అందుబాటులోకి రానున్నట్టు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కోట అప్పిరెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి.రమణారావు తెలియజేశారు.

స్వయం ప్రతిపత్తి హోదా తో ప్రయోజనాలు స్వయం ప్రతిపత్తి హోదాతో పరీక్షల స్వీయనిర్వహణ, స్వీయ మూల్యాంకనం, త్వరితగతిన ఫలితాలు వెల్లడి కళాశాల స్థాయిలోనే నిర్వహించుకోవచ్చు. ఈ హోదాతో కళాశాల స్థాయిలో అన్ని అంశాలలో కూడా స్వయంపాలన సాధ్యమవుతుంది. ఇప్పటివరకు పరీక్షలు మరియు ఫలితాలు కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని జరిగేవి.అత్యున్నతస్థాయి వ్యవస్థలైన గవర్నింగ్ బాడీ , అకాడమిక్ కౌన్సిల్, బోర్డ్ ఆఫ్ స్టడీస్ మరియు ఇతర కమిటీల ద్వారా కళాశాల స్థాయిలోనే అన్ని అంశాలలో స్వయంపాలన జరగబోతుందికళాశాల లో ప్రతిష్టాత్మక గవర్నర్ బాడీ చైర్మన్ గా పూర్వ ఉపలపతి కాకతీయ యూనివర్సిటీ, ప్రఖ్యాతిగాంచిన ప్రొఫెసర్ గోపాల్ రెడ్డి వ్యవహరిస్తున్నారు. వారి పర్యవేక్షణలో , సలహాలతో, సూచనలతో, జాతీయస్థాయి ప్రొఫెసర్, ప్రముఖ విద్యావేత్తలతో అకాడమిక్ కౌన్సిల్ మరియు పీహెచ్డీ ఫ్యాకల్టీ తో నాణ్యమైన విద్యా బోధన సాధ్యపడుతుందని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ అప్పి రెడ్డి తెలియజేశారు. స్వయం ప్రతిపత్తి హోదాతో స్థానిక అవసరాల మేరకు కొత్త కోర్సులు, సిలబస్ మార్పులు లాంటి అనేక వెసులుబాట్లు కళాశాలకు లభిస్తాయి. కళాశాల స్థాయిలో పరీక్షలు ఫలితాలు వెల్లడించి కాకతీయ యూనివర్సిటీ ద్వారా కళాశాల పేరుతో విద్యార్థులు డిగ్రీ పట్టాలు పొందుతారు. జాతీయస్థాయిలో సెమినార్లు వర్క్ షాప్ లు నిర్వహణ, పరిశ్రమలతో ఎంఓయూలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మరింత మెరుగవుతాని విద్యార్థులకు బహుముఖంగా ప్రయోజనాలు కలుగుతాయని అని కళాశాల ప్రిన్సిపల్ తెలియజేశారు.కోట అప్పిరెడ్డి సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.వి రమణారావు ప్రిన్సిపాల్ కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల ఖమ్మం

# మట్టాను కలిసిన పంచాయతీరాజ్ ఈ ఈ రామకోటి.



నూతన ఈ ఈ గా రామకోటి

సత్తుపల్లి జులై25 ప్రజా జ్యోతి ఆర్ సి.: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ బదిలీల్లో భాగంగా మహబూబాబాద్ నుండి పంచాయతీరాజ్ ఈఈ గా రామకోటి నాయక్ సత్తుపల్లి డివిజన్ ఆఫీసుకు ట్రాన్స్ఫర్ అవ్వటంతో గురువారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఆయన క్యాంపు కార్యాలయానికి వెళ్లి డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనను కలిసినవారి లో కల్లూరు డిఇ రాంబాబు, క్యూ సి డి ఇ సమాధానం, ఏఈలు వెంకటేశ్వర్లు, సాయి కృష్ణ, రమేష్ , కాంగ్రెస్ నాయకులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, ఆనంద్ బాబు లు ఉన్నారు.

# తురకగూడెంలో కోతుల దాడి



కూసుమంచి జూలై25 ప్రజా జ్యోతి: కూసుమంచి మండలం తురకగూడెం గ్రామానికి చెందిన కన్నె బోయిన రవి 35 సంవత్సరాలు తమ ఇంటి దగ్గర ఉన్న చిన్న పిల్లలపై కోతుల గుంపు వచ్చి దాడి చేయటానికి ప్రయత్నం చేయగా వాటిని అడ్డుకోబోయిన కన్నెబోయిన రవిపై కోతులు పడి చేతి పై కాలుపై గాయాలు చేసినాయి, మూకుమ్మడిగా కోతుల గుంపు వచ్చి దాడి చేయడంతో ఏమి చేయలేని స్థితిలో రవి గాయా లపాలైనాడు, వెంటనే గ్రామస్తులు స్పందించి కూసుమంచి ప్రభుత్వ ఆసు పత్రికి తీసుకురాగా ఇక్కడ వైద్యులు ప్రాథ మిక వైద్యం చేసినారు, రవికి తీవ్ర గా యాలు అయిన నేపథ్యంలో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి పంపించినారు. ఇప్పటికైనా మండల గ్రా మ స్పెషల్ ఆఫీసర్లు స్పందించి కోతుల దాడి నుండి ప్రజలను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నేరుగా వరి వెదజల్లే పద్ధతిని రైతులు అవలంబించాలి

## మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి



కూసుమంచి జూలై25 ప్రజా జ్యోతి : కూసుమంచి మండల ంలోని జక్కేపల్లి గ్రామంలోని రామిని అనంతరామయ్య అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో నేరుగా వరి వెదజల్లే పద్ధతిని మండల వ్యవసాయ అధికారిణి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాటా ్లడుతూ ఈ వానాకాలంలో ఇంకా నార్లు పోసుకొని రైతులు ఎవరైనా ఉంటే నేరుగా విత్తే పద్ధతులైనటువంటి వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టి డ్రిల్లు పద్ధతులను అవలంబించడం శ్రేయస్కరిమని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటుపెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని సుమారు ఎకరానికి రూపాయలు 7000 నుండి 8000 వరకు ఆదా చేయవచ్చని అంతేకాకుండా నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందుగా వస్తుందని, కూలీల కొరత సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించవచ్చు అని పేర్కొన్నారు. అనంతరం అదే గ్రామంలో నేరుగా వెదజల్లిన వరి పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సౌమ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# రోడ్డుపై గుంటలను పూడ్చిన రాఘవపురం యూత్...



## అభినందనలు తెలిపిన ఎస్సై నాగుల మీరా

చింతకాని జులై 25 ప్రజా జ్యోతి : మండలం పరిధిలో వెంకటాయపాలెం టు చింతకాని వెళ్లే ప్రధాన రహదారి పై ఏర్పడిన గుంటలను చింతకాని ఎస్ఐ నాగుల్ మీరా సూచనల మేరకు రాఘవపురం యూత్ ఆధ్వర్యంలో పూడ్చుటం జరిగిందని తెలిపారు నిత్యం రద్దీగా ఉండే రోడ్డు రాఘవపురం బస్టాండ్ దగ్గర మిషన్ భగీరథ పైపులైన్లు కొరకు తీసిన గాడి కృంగిపోయి రోడ్డుపై పెద్ద గుంటలుగా ఏర్పడ్డది , ఆ ప్రాంతంలో ప్రయాణికులు రాకపోకలకు అంతరాయం కలిగి నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి రాత్రిపూట వెళ్లే ప్రయాణికులకు అత్యంత ప్రమాదకరంగా మారింది ప్రతిరోజు ఒకరు ఇద్దరు క్రిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయి గుంట పడిన ప్రదేశాన్ని కంకర, డస్ట్, మట్టి పోసి రోడ్డు లెవెల్గా చేయడం జరిగింది, ఇలాంటి మంచి కార్యక్రమం చేసినందుకు రాఘవపురం యూత్ పిల్లలను చింతకాని ఎస్ఐ షేక్ నాగుల మీరా అభినందనలు తెలిపారు వాహనదారులు బ్రేక్ వేయకుండా సురక్షితంగా వెళ్లేందుకు ఎలాంటి గుంటలు లేకుండా చేసిన యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో అబ్బూరి మహేష్, దొబ్బల జగదీష్, మామిళ్ళపల్లి రాజేష్, పుట్ట బంతి సుదర్శన్, కొత్తకొండ్ల మురళి, ధర్మపురి నాగేశ్వరరావు, పాలకుర్తి సుదర్శన్, సింగారపు కోటి, సురేష్, చలమల నరేష్, సామల అఖిల్, దొబ్బల వెంకటేశ్వర్లు, ఉపేందర్, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు

## తురకగూడెం రైతు బిడ్డకు డాక్టరేట్

### జక్కుల రామారావుకు పలువురు అభినందనలు



కూసుమంచి జూలై25 ప్రజా జ్యోతి : మండలంలోని ఆ ఊరు అంటేనే ఎంతోమందికి అలుసు చిన్నచూపు ఆ ఊరిని ఎంతో వెనకబడి ఉన్నదని ఆ ఊరు చైతన్యమైతే దేశమే చైతన్య మవుతుందని ఒకింత యావగింపు ఆ ఊరు ప్రజల్లో ఎక్కువగా గొల్ల ,మాదిగ ,సామాజిక వర్గాలే ఉంటాయి అందుకే ఊరు ప్రజలన్నా కొందరికి మండల కేంద్రంలో ఓహొ ఆ ఊరు ప్రజల నాగరికంగా వెనకబడి ఉంటారనుకునే గ్రామం ఆ గ్రామమే మరి అదే గ్రామానికి గతంలో రాష్ట్రపతి అవార్డు అయినా నిర్మల్ గ్రామ పురస్కార్ అవార్డు 2008 సంవత్సరంలో గ్రామ సర్పంచ్ కొమ్ము సత్యం ఆధ్వర్యంలో సాధించింది .ఆ తరువాత ఇప్పుడు ఆ వెనకబడిన గ్రామ అనుకునే గ్రామం నుంచే 2024 సంవత్సరంలో ఒక రైతు బిడ్డ కు ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో రసాయన శాస్త్రంలో డాక్టరేట్ సాధించాడు ఆ గ్రామమే తురక గూడెం .ఆ ఎనుకబడిన గ్రామ రైతుబిడ్డే జక్కుల రామారావు . నవ్విన నాప చేనే పండిన విధంగా తురకగూడెం గ్రామనివాసైన జక్కుల శ్రీను సావిత్రమ్మల కుమారుడు జక్కుల రామారావుకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్గానిక్ కెమిస్ట్రీలో డాక్టర్ ప్రధానం చేసింది .వివరాల్లోకొస్తే జక్కుల రామారావు. తురకగూడెం గ్రామంలో యాదవ సామాజిక వర్గం లో జన్మించి 1999 నుండి 2004 సంవత్సరంలో 1 నుంచి 5వ తరగతి వరకు తన స్వగ్రామమైన తురకగూడెంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యను అభ్యసించి 2004 నుండి 2009 వరకు 6 నుంచి 10వ తరగతి వరకు కూసుమంచి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించి ఆ తరువాత మండల కేంద్రంలోని గల జలగం వెంగళరావు జూనియర్ కళాశాలలో 2009- 11 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 2011 -14 విద్యా సంవత్సరంలో ఆర్ జె సి కళాశాలలో డిగ్రీ పూర్తి చేసుకొని ఎస్ఆర్ కోచింగ్ సెంటర్ లో ఎమ్మెస్సీ ఎంట్రెన్స్ తీసుకొని 2018 వ సంవత్సరంలో సీఎస్ఐఆర్ యూజీసీ ఆల్ ఇండియా 102 ర్యాంకు సాధించారు. ఫెలోషిప్ పర్వత పొంది ఫెలోషిప్ సహకారంతోనే హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో సి ఎస్ ఐ ఆర్. ఐ ఐ సిటి . పీహెచ్డీ ప్రారంభించి ఐదు సంవత్సరాలు పీహెచ్డీ పూర్తయిన అనంతరం 2024వ సంవత్సరంలో తనకు ఆర్గానిక్ కెమిస్ట్రీలో ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రధానం చేసింది ఈ విషయం తెలుసుకున్న కూసుమంచి మండల వాసులు పలువురు విద్యాసంస్థ వేత్తలు రాజకీయ నాయకులు జక్కుల రామారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ మట్టిలో మాణిక్యం రామారావు అంటూ పలువురు అభినందనలు వ్యక్తం చేశారు.

## తల్లాడ ఈవోను సన్మానించిన దగ్గుల శ్రీనివాసరెడ్డి..



తల్లాడ, జులై 25 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ నూతన ఈవోగా బాధ్యతలు చేపట్టిన సిహెచ్. కృష్ణారావును గురువారం తల్లాడ మేజర్ పంచాయతీ మాజీ వీడీసీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా తల్లాడ గ్రామపంచాయతీ అభివృద్ధికి ఆయన కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దగ్గుల భద్రారెడ్డి. దగ్గుల రాము, పంచాయతీ సిబ్బంది వేలాద్రి ,చాంద్, శ్రీకాంత్, జర్నలిస్టులు గుడిపల్లి నారాయణ, ఎండి బహుదూర్ పాల్గొన్నారు.

# కార్గిల్ యుద్ధానికి 25 వసంతాలు

### కార్గిల్ యుద్ధం... భారత దేశ చరిత్ర ఉన్నంతవరకు గుర్తుండిపోయే యుద్ధం





ఖమ్మం ప్రతినిధి జులై 25 ప్రజా జ్యోతి. 1999 జూలై 26న పాకిస్తాన్ మూకలను తరిమికొట్టి విజయం సాధించి సగర్వంగా త్రివర్ణ పతకాన్ని ఎగురవేసిన రోజు. అసలు కార్గిల్ యుద్ధం ఎలా ప్రారంభమైందనేది ఒక్కసారి గుర్తుకు తెచ్చుకుందాం. ముందుగా పాకిస్తాన్ సైన్యం భారత భూభాగంలోకి చొరబడే యత్నం చేసింది. లైన్ ఆఫ్ కంట్రోల్ దగ్గర ఉన్న పర్వత ప్రాంతాలను క్రమంగా ఆక్రమించేందుకు ప్రయత్నించింది. అయితే 1999 మేలోనే ఈ చర్యకు పాల్పడినట్లు భారత ఆర్మీ గుర్తించింది. అయితే వారు మిలిటెంట్లో లేదా ఉగ్రవాదులో అయి ఉంటారని భావించింది. పాక్ సైన్యం అని ఊహించలేదు. ఇక ఆ తర్వాత కొన్ని వారాలకు పర్వతప్రాంతాన్ని ఆక్రమించింది పాక్ సైన్యమే అని తెలుసుకున్న భారత ఆర్మీ.... వెంటనే వారిని తరిమికొట్టే ప్రయత్నం చేసింది. పాకిస్తాన్ సైన్యంను తిరిగి పంపేందుకు ఓ వైపు మిలటరీ చర్యలు మరోవైపు దౌత్యపరమైన చర్యలు ప్రారంభించింది భారత్. పాక్ పాల్పడుతున్న చొరబాటును ప్రపంచ దేశాల దృష్టికి భారత్ తీసుకెళ్లింది. పాకిస్తాన్‌ను ఒంటరిని చేసి విజయం సాధించింది. జూలై 26,1999లో పాక్ ఆక్రమించిన భారత భూభాగం అంతటిని మన సైన్యం తిరిగి పొందింది.ఇందుకోసం కొన్ని రోజుల పాటు యుద్ధం చేసింది. ఇక భారత ఆర్మీ పాక్ సైన్యం ఆక్రమించుకున్న పర్వతప్రాంతాలను తిరిగి కైవసం చేసుకునేందుకు కొన్ని బలగాలను అక్కడకు పంపింది. తమ వెంట బోఫోర్స్ గన్స్ తీసుకెళ్లారు. దీంతో పాకిస్తాన్ కూడా ఎదురుదాడికి దిగింది. కార్గిల్ యుద్ధం ప్రారంభమైంది. అయితే టోలోలింగ్ పర్వత ప్రాంతం ముందుగా దక్కించుకోవడంతో భారత విజయంలో తొలి అడుగుపడింది. శ్రీనగర్-కార్గిల్-లేహ్‌లను అనుసంధానం చేసేదే టోలోలింగ్ పర్వత ప్రాంతం. ముందుగా ఈ హైవేను ధ్వంసం చేస్తే భారత్‌కు అవకాశం ఉండదని భావించింది పాక్ సైన్యం. అయితే పాకిస్తాన్ పప్పులు ఇక్కడ ఉడకలేదు. 1999 జూన్ 13న భారత ఆర్మీ టోలోలింగ్ హైవేను తమ అధీనంలోకి తీసుకుంది. ముందుగా ఆర్మీతోనే యుద్ధం ప్రారంభమైనప్పటికీ ఆ తర్వాత ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ భారత నేవీలు కూడా రంగంలోకి దిగాయి. ఇండియన్ ఎయిర్ ఫోర్స్ శతృవులు ఉన్న ప్రదేశంలో విమానం నుంచి బాంబులను కిందకు విసిరింది. అయితే అది భారత గగనతలం నుంచే జారవిడిచింది.ఇక అరేబియన్ సముద్రం తీర ప్రాంతంలో భారత నేవీ గస్తీ ప్రారంభించింది. పాక్ పోర్టులను లక్ష్యంగా దాడులు నిర్వహించింది. ఈ దాడుల ప్రభావం ఎలా ఉన్నిందంటే ఇంకొన్ని రోజుల పాటు యుద్ధం కొనసాగి ఉంటే పాకిస్తాన్‌లో మరో వారం రోజులకంటే ఎక్కువగా ఇంధనం ఉండేది కాదని స్వయంగా నాటి ప్రధాని నవాజ్ షరీఫ్ ఓ ప్రకటన చేశారు.

ఆ తర్వాత కొన్ని రోజులకు కార్గిల్ యుద్ధం కొనసాగింది. అన్ని ప్రాంతాలను భారత్ తన అధీనంలోకి తీసుకున్నాక 1999 జూలై 26న యుద్ధం ముగిసింది. భారత్ త్రివర్ణ పతకాన్ని సగర్వంగా ఎగురవేసింది. అందుకే జూలై 26న విజయ్ దివాస్‌గా జరుపుకుంటాం.

కార్గిల్ విజయ్ దివస్.. 1999లో కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌పై భారతదేశం సాధించిన విజయాన్ని గుర్తుచేసుకోవడానికి ప్రతి సంవత్సరం జరుపుకుంటారు. ప్రతి ఏడాది జులై 26న జరుపుకునే 'విజయ్ దివస్'.. తీవ్రమైన యుద్ధంలో భారత సైనికుల శౌర్యాన్ని, త్యాగాన్ని గౌరవిస్తుంది. పాకిస్థాన్‌పై విజయవంతమైన ఆపరేషన్‌కు 'ఆపరేషన్ విజయ్' అని పేరు పెట్టారు. ఇదే రోజున రాజధాని ఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద జరిగే వేడుకల్లో భారత ప్రధాని పాల్గొని అమర జవానులకు నివాళు లర్పిస్తారు. ఈ యుద్ధంలో సైనికులు చేసిన త్యాగాలకు గుర్తుగా ఏటా జూలై 26ని పాటిస్తున్నారు. కెప్టెన్ విక్రమ్ బాత్రా, లెఫ్టినెంట్ మనోజ్ కుమార్ పాండే, మేజర్ రాజేష్ సింగ్ అధికారి, మేజర్ వివేక్ గుప్తా, ఇతరులు దేశం కోసం ప్రాణాలర్పించిన 527 మంది వీర జవాన్లలో ఉన్నారు. ఇప్పుడు జరుపుకునేది 25 వ విజయ్ దివస్. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో గల కంటోన్మెంట్ ఏరియాల్లో ప్రతి చోట అమర జవాన్ స్తూపాన్ని ఏర్పాటు చేశారు ప్రతి సంవత్సరం జూలై 20వ తారీకుని ఘనంగా కంటోన్మెంట్ ఏరియాలో కార్గిల్ విజయ్ దివస్ ని ఘనంగా జరుపుకుంటారు అలాగే మన ఖమ్మం జిల్లా ఖమ్మంలో స్థానిక మున్సిపాలిటీ ఆఫీస్ దగ్గర్లో గల ఫ్రీడమ్ పార్కులో మాజీ సైనిక సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వారి ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేటర్ మేయర్ మున్సిపల్ కమిషనర్ గారి సహాయంతో కార్గిల్ వార్ మెమోరియల్ ఏర్పాటు చేయడం జరిగింది ప్రతి సంవత్సరం జూలై 20వ తారీఖున ఘనంగా కార్యాల విజయ్ దివస్ ఖమ్మంలో జరుపబడుతుంది....ఖమ్మం జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం మాజీ జిల్లా జనరల్ సెక్రటరీ మాటల్లో...

కార్గిల్ విలువ అనేది గొప్ప అనుభూతి 527 వీర జవాన్ల త్యాగ ఫలితమే ఈ కార్గిల్ విజయ్ దివస్ స్వతంత్ర భారతదేశంలో ఒకసారి పాకిస్తాన్ ఓడిపోయినా కూడా ఇంకా సిగ్గు లేకుండా కార్గిల్ సెక్టర్ లో కార్గిల్ ని ఆక్రమించడానికి ఉగ్రముకలతో కలిసి పన్నాగం పని చోర్ బాట్ కు తెరలేపింది కానీ ధైర్యవంతులైన భారత విరోచితంగా పోరాడి పాకిస్తాన్ సైన్యాన్ని మూసుకొని తిప్పి కొట్టారు దాని ఫలితమే ఈ కార్గిల్ విజయ్ దివస్ వారికి గౌరవం వందనంగా గత సంవత్సరం జూలై 26వ తారీఖున కార్గిల్ వార్ మెమోరియల్ ని మన ఖమ్మం స్థానిక మున్సిపల్ ఆఫీస్ పరిధిలో గల ఫ్రీడమ్ పార్కులో ఏర్పాటు చేయడం జరిగింది... దేశం కోసం ప్రాణాలర్పించిన వీర సైనికులకి గౌరవార్థం ఏర్పాటు చేసిన మారక స్థూపాన్ని ప్రతి సంవత్సరం కార్గిల్ విజయ్ దివాస్ రోజున మన కలెక్టర్ గారు పోలీస్ కమిషనర్ గారు మున్సిపల్ కమిషనర్ గారు మేయర్ గారు కార్పొరేటర్లు తదితరులు గౌరవ వందనాన్ని ఇస్తారు.... ఇందులో కార్గిల్ వంటి సెక్టర్లో పనిచేసిన ఎంతో మంది మాజీ సైనికులు పాల్గొని తమ స్మాల్ గా సూపాన్ని సెల్యూట్ తో తమ వందనాన్ని తెలియజేస్తారు..

## చింతకాని మండలంలో మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో కార్యవర్గ సమావేశం జరిగింది.



చింతకాని జులై 25 ప్రజా జ్యోతి : ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ గారు మరియు జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు చావా కిరణ్ గారు హాజరయ్యారు. రాబోయే రోజులలో మండలంలోని ప్రజా సమస్యలపై, ఇతరత్రా సమస్యలపై మా గొంతుకై వినిపిస్తామని, ప్రజలకి అందుబాటులో ఉంటామని కొండ గోపి అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కుందాం అనంతరెడ్డి అనగాని రామారావు, ఇమ్మడి సత్యనారాయణ, కోయన్ని నరిసిమ్మరావు, గోదా మంగయ్య, సత్తెనపల్లి గోపి, విగ్నేష్, సత్యమూర్తి నాగ చారి తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో ప్రజారంజక బడ్జెట్

**ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి అభినందనలు**

**హర్షం వ్యక్తం చేసిన తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మండల జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్**



తిరుమలాయపాలెం, జులై 25, ప్రజా జ్యోతి :ప్రజా ప్రభుత్వంగా ప్రజాదారణ పొందుతున్న తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన ప్రజాపరిపాలన పరమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టారని, ఈ బడ్జెట్ పట్ల ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని తిరుమలాయపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ హర్షం వ్యక్తంచేశారు. గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై స్పందించిన బెల్లం శ్రీనివాస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు, అభినందనలు తెలిపారు. గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కాకుండా కాంట్రాక్టర్లకు మేలు చేసే విధానపరమైన బడ్జెట్ ఉండేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని తెలిపారు. నిత్యం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటు పడేది ఇందిరమ్మ ప్రభుత్వమని అన్నారు. ప్రజా సంక్షేమే లక్ష్యంగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేసే లక్ష్యంగా, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా రాష్ట్ర మొదటి బడ్జెట్ ను సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి అద్భుతమైన బడ్జెట్ ను రూపకల్పన చేశారని అన్నారు. రైతులను రాజులను చేయాలనే లక్ష్యంతో రైతు రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ధీమా వ్యక్తంచేశారు. విద్యా, వైద్యం, మౌళిక వసతులకు ఎక్కువ నిధులను కేటాయించారని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఎక్కువ నిధులు కేటాయింపు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థికశాఖ డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి, మంత్రివర్గానికి హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికి అభినందించాల్సింది పోయి ప్రతిపక్షపార్టీలు విమర్శలు చేయడం సరైంది కాదన్నారు. వేల కోట్ల రూపాయలను అప్పుల ఊబిలో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అద్భుత పాలనతో ఆదాయం వైపు తీసుకెళ్ళి, 2లక్షల 91వేల159 కోట్ల బడ్జెట్ ను ప్రవేశపెట్టడం సాధారణ విషయం కాదన్నారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రం దేశంలో బెస్ట్ రాష్ట్రంగా నిలుస్తుందన్నారు.

## జూపెడ గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు.



పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి

తిరుమలాయపాలెం, జులై 25, ప్రజా జ్యోతి : మండలంలోని జూపేడ గ్రామంలో ఎంపీడీవో, తాసిల్దార్ , ఎంపీఓ సూర్యనారాయణ, డాక్టర్ వసుంధర పర్యటించారు. ముసురు వర్షాలు కురుస్తున్నందున, ప్రజలకు విష జ్వరాలు వస్తుండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల ఎంపీడీవో తాసిల్దార్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి జెల్లా కవిత పంచాయతీ కార్మికులతో కలిసి గ్రామంలోని వీధి గుండా మురుగు నీటి కాలువలను, ప్రధాన వీధులను పారిశుధ్య కార్మికుల తో వెంట ఉండి పనులు నిర్వహించారు. కాలువలో, నీరు నిల్వ ఉండే ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ను చల్లి దోమలు వ్యాప్తి చెందకుండా అరికడుతున్నారు. అనంతరం ప్రధాన వీధులలో హైపోద్రావణాన్ని పిచికారి చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వసుంధర, మండల ఎంపీడీవో తాసిల్దార్ మాట్లాడుతూ.. ప్రజలు తమ చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ప్రభుత్వం అందజేసిన తడి చెత్త, పొడి చెత్త డస్ట్ బిన్లను వాడి పర్యావరణం కలుషితం కాకుండా ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని తెలియజేశారు.

## విద్యారంగంపై ఇంత వివక్షా?

-మొదటిపేజీ తరువాయి

ప్రతులను దహనం చేసిన అనంతరం ఆ సంఘం నాయకులు మాట్లాడారు. రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3 శాతం నిధులు మాత్రమే కేటాయించడం, పెండింగ్లో ఉన్న రీయింబర్స్మెంట్ ప్రస్తావన లేకపోవడం, జిల్లాకు యూనివర్సిటీ ప్రకటించకపోవడం దారుణమని అన్నారు. ముగ్గురు మంత్రులున్నా జిల్లాకు యూనివర్సిటీ తేకపోవడం శోచనీయమని అన్నారు. పీడీఎస్యూ నాయకులు వెంకటేశ్, వంశీ, కిరణ్, సాయి, అనిల్, గణేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..**

విభజన హామీ ప్రకారం తెలంగాణకు కేటాయించాల్సిన విద్యాసంస్థలను కేటాయించకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అలసత్వం ప్రదర్శిస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ నాయకులు ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విద్యారంగం పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు.

## ప్రజా ప్రభుత్వంలో ప్రజారంజక బడ్జెట్

**ప్రజలకు మేలు చేసే బడ్జెట్ ప్రవేశపెట్టిన ప్రభుత్వానికి అభినందనలు**

**కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొర్ర. రమేష్ నాయక్**



కూసుమంచి జూలై25 ప్రజ జ్యోతి : ప్రజా ప్రభుత్వంగా ప్రజాదారణ పొందుతున్న తెలంగాణ ప్రభుత్వం అద్భుతమైన ప్రజాపరిపాలన పరమైన బడ్జెట్ ను ప్రవేశపెట్టారని, ఈ బడ్జెట్ పట్ల ప్రజలందరు హర్షం వ్యక్తం చేస్తున్నారని కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర. రమేష్ నాయక్ హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ గురువారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై గత ప్రభుత్వాలు ప్రజా సంక్షేమం కాకుండా కాంట్రాక్టర్లకు మేలు చేసే విధానపరమైన బడ్జెట్ ఉండేదని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజారంజక బడ్జెట్ ను ప్రవేశపెట్టారని తెలిపారు. నిత్యం ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం పాటు పడేది ఇందిరమ్మ ప్రభుత్వమని, ప్రజా సంక్షేమే లక్ష్యంగా నిధులు కేటాయింపు జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు హామీలను కచ్చితంగా అమలు చేసే లక్ష్యంగా, అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసే విధంగా రాష్ట్ర మొదటి బడ్జెట్ ను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కలిసి అద్భుతమైన బడ్జెట్ ను రూపకల్పన చేశారని అన్నారు. రైతులను రాజులను చేయాలనే లక్ష్యంతో రైతు రుణమాఫీ చేసి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ధీమా వ్యక్తంచేశారు. విద్యా, వైద్యం, మౌళిక వసతులకు ఎక్కువ నిధులను కేటాయించారని స్పష్టం చేశారు. పంచాయతీలకు ఎక్కువ నిధులు కేటాయింపు చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కొనియాడారు. ఇంత మంచి బడ్జెట్ ప్రవేశపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి కి, ఆర్థికశాఖ, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మంత్రివర్గానికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొర్ర .రమేష్ నాయక్ హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## నాగలవంచలో గంజాయి కలకలం

**ఏళ్ల తరబడి గంజాయి సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు**

**చాకచక్యంగా నిందితులను ఆధారాలతో సహా పట్టుకున్న పోలీసులు**







చింతకాని జులై 25 ప్రజా జ్యోతి ఇంటి పెరటిలో గంజాయి మొక్కలను పెంచుతూ గంజాయిని సైతం సరపర చేస్తూ యువత మొత్తాన్ని గంజాయి మత్తులో దింపుతున్న ఓ ప్రబుద్ధుడు వ్యవహారం మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలో గురువారం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన కందిమల్ల వెంకటేశ్వర్లు ఆయన కుమారుడు కందిమల్ల శ్రీహరి ఇద్దరూ తన ఇంటి పెరటిలో గంజాయి మొక్కలను పెంచుతున్నారని, అలా గంజాయి మొక్కలను పెంచడమే కాకుండా గంజాయిని కూడా యువకులకు సరపర చేస్తూ గంజాయి వ్యాపారం చేస్తున్నారని అన్నారు. అనేక సంవత్సరాల నుంచి గంజాయి మొక్కలనుఇంట్లో నే పెంచుతూ గంజాయి సరఫరా చేస్తున్నట్లు కందిమల్ల వెంకటేశ్వర్లు పై ఆరోపణలు ఉండటంతో నిఘా పెట్టిన పోలీస్ యంత్రాంగం ఎట్టకేలకు పక్కా సమాచారంతో గురువారం గంజాయి నిందితులను చాక చక్యం గా పట్టుకొని, ఈ సంఘటనపై డిప్యూటీ తాసిల్దార్ పంచనామా నిర్వహించారు. సీఐ సాగర్ ఆధ్వర్యంలో చింతకాని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇట్టి విషయం పై ఎస్సై షేక్ నాగుల్ మీరా నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామన్నారు.

## వంద పడకల ఆసుపత్రికై జులై 29న జరిగే మహా ధర్నా ను జయప్రదం చేయండి



### అఖిలపక్ష నాయకుల డిమాండ్

తిరుమలాయపాలెం, జూలై 25, ప్రజా జ్యోతి :తిరుమలాయపాలెం మండల కేంద్రం లో మంజూరైన వంద పడకల హాస్పటల్ ను తిరుమలాయపాలెం లోనే కొనసాగించాలని కోరుతూ మూడోరోజు రిలే నిరాహార దీక్షలు 29వ తారీఖున జరిగే మహా ధర్నాకు తరలిరండి అఖిలపక్షాల నాయకుల పిలుపు మండల కేంద్రంలో 100 పడకలో ఆస్పటల్ 2023 ఆగస్టులో మంజూరు అయినదని ఈ హాస్పటల్ ను కూసుమంచి తరలించాలనే ప్రభుత్వ ఆలోచనను విరమించుకోవాలని కోరుతూ గత వారం రోజులుగా అనేక రూపాలలో అఖిలపక్ష నాయకులు ఆందోళన నిర్వహిస్తున్నారు. రిలే నిరాహార దీక్షలు మూడవ రోజుకు చేరుకోవడం జరిగింది ఈ యొక్క దీక్ష శిబిరాలనుదేశించి సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, కొమ్ము పుల్లయ్య, టిఆర్ఎస్ మండల నాయకులు గంటా కృష్ణ, గుగ్గిల అశోక్ పాల్గొని ప్రసంగించారు వారు మాట్లాడుతూ గత వారం రోజులుగా అఖిలపక్ష నాయకులు ఉద్యమం చేస్తున్న ఈ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్టుగా ఉందని ఈ యొక్క సమస్యను పట్టించుకున్న నాధుడు లేడని ఇప్పటికైనా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించి సమస్యను పరిష్కరించకపోతే ఈ నెల 29వ తారీఖున మహా ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆ యొక్క ధర్నాకు వేలాదిమంది ప్రజలు తరలిరావాలని వారు పిలుపునిచ్చారు ఈ యొక్క ధర్నా కార్యక్రమం సంబంధించి గ్రామ గ్రామాన ప్రజలందరినీ చైతన్యవంతం చేసి గ్రూప్ మీటింగ్ ల ద్వారా బైకు ప్రచారం ద్వారా ఈ యొక్క ప్రభుత్వ చర్యలను ఎండగడుతున్నట్లు వారు తెలిపారు ఈ మహా ధర్నాలోపు మంత్రి స్పందించకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాల్సి వస్తుందని వారు హెచ్చరించారు ఈ యొక్క కార్యక్రమంలో కొలిచలం స్వామి, పద్మనాభుల సుధాకర్, మద్దినేని శ్రీనివాస్, బహుజన ముక్తి పార్టీ అధ్యక్షుడు మట్టి దుర్గాప్రసాద్, గొర్రపాటి రమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చింతిరాల నాగభూషణం, బీఎస్పీ నాయకులు కొమ్ము పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెద్దాసుపత్రికి సుస్తీ!

-మొదటిపేజీ తరువాయి

మారడంతో 'పెద్దాసుపత్రి' ప్రతిష్ట మసకబారుతోందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన వెదజల్లుతున్న వార్డుల్లోనే రోగులు అవస్థలు పడుతూ చికిత్స పొందుతున్నారు. అలాగే రోగులను దవాఖానలోకి, కోలుకున్న తర్వాత ప్రాంగణంలోకి తరలించే స్ట్రెచర్‌లు, ఇతర పరికరాలన్నీ తుప్పుపట్టి పనికి రాకుండా పోయాయి. దీంతో రకరకాల సర్జరీలు చేయించుకున్న రోగులు నేలమీదే పాకుతూ వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.

### పైసా విదల్చని కాంగ్రెస్ సర్కార్..

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఆరోగ్యం పట్ల దృష్టి సారించిన పాపాన పోవడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎనిమిది నెలలుగా కీలకమైన జిల్లా ఆసుపత్రి అభివృద్ధికి లేదా కనీస మౌలిక వసతుల కల్పనకు నయాపైసా మంజూరు చేయకపోవడం గమనార్హం. గత కేసీఆర్ సర్కార్ హయాంలో సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకున్న జిల్లా ఆసుపత్రి నేడు దుర్గంధానికి కేరాఫ్‌గా నిలిచిందనే వ్యాఖ్యానాలు వినిపిస్తున్నాయి. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుసంధానించడంతో దశ మారుతుందని అంతా భావించారు.

# ప్రభుత్వ ఉద్యోగులు సేవా దృక్పథంతో పనిచేయాలి.









కూసుమంచిఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్.

కూసుమంచి జూలై25 ప్రజా జ్యోతి : ప్రభుత్వ ఉద్యోగం అంటే జీతం తీసుకొని పని చేయడం అనుకునేలా కాకుండా ప్రభుత్వ ఉద్యోగికి ప్రజల పట్ల సేవా దృక్పథం ఉండాలని అన్నారు కూసుమంచి ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బదిలీపై వెళుతున్న ఉద్యోగులకు ఈ సందర్భంగా ఆత్మీయ వీడుకోలు సభ నిర్వహించడం జరిగింది. మండలంలోని వివిధ శాఖల్లో పనిచేస్తూ 13 మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సూపర్డెంట్ టైపిస్ట్, విఆర్ఏ లు లకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ , ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ,ఎంపీఓ రామచంద్రరావు పాల్గొని మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు ఎక్కడ పని చేసినా సేవా దృక్పథంతో పనిచేసి మంచి పేరు తెచ్చుకోవాలని మనం పని చేసే ప్రాంతాన్ని సొంత ప్రాంతంగా భావించి ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల్లో చెందిన పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, మాజీ సర్పంచ్ చాట్ల పరుశురామ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఏఎస్ స్మిత సబర్వాల్ దివ్యాంగులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి




**మంథని :** దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవడంతో పాటుదివ్యాంగులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని దివ్యాంగుల నెట్ వర్క్ పెద్దపల్లి జిల్లా కన్వీనర్ ఇనుముల సతీష్ డిమాండ్ చేశారు. గురువారం మంథనిలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షలాది మంది దివ్యాంగుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాల్సిన ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్ వారు మనోధైర్యాన్ని కోల్పోయే విధంగా సోషల్ మీడియా వేదిక అయిన ట్విట్టర్ ద్వారా మాట్లాడటం బాధకరమన్నారు. ఐపీఎస్, ఐఎఫ్ఎస్ లో దివ్యాంగులకు సైతం రిజర్వేషన్ కల్పిం చాలని సూచించాల్సింది పోయి ఐఏఎస్ లో దివ్యాంగులకు రిజర్వేషన్ ఎందుకని మాట్లాడటం మమ్మల్ని ఎంతగానో బాధించిందన్నారు. గత ప్రభుత్వంలో కీలక పదవీ కొనసాగిన ఐఏఎస్ స్మిత సబర్వాల్ అధికార అహంతో ఇలా మాట్లాడటం సరికాదన్నారు. మా దివ్యాంగులకు ఉన్న హక్కులను కాల రాసే విధంగా స్మిత సబర్వాల్ మాట్లాడిన మాటలను తాము తీవ్రంగా ఖండిస్తున్నామని, ఆమె తన మాటలను భేషరతుగా వెనక్కి తీసుకోవడంతో పాటు బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన స్మిత సబర్వాల్‌పై వికలాంగుల చట్టం 2016 సెక్షన్ 92 కింద కేసు నమోదు చేసి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు దోర్లగొర్ల శ్రీనివాస్, కొమురోజు సురేష్, వడ్లూరి ఈశ్వరచారిలు పాల్గొన్నారు.